విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలుబడుతున్న
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక
తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492




www.prajaswecha.com
# ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక






హైదరాబాద్ | సంచిక : 43 | సంపుటి : 2 | ఎడిటర్ : తరిగొప్పుల లక్ష్మి మహేందర్ ప్రజాపతి | సెప్టెంబర్ 2025 | పేజీలు : 08 | వెల : రూ 10/-

## నా ఆరోగ్యం బాగానే ఉంది..

- పుకార్లను నమ్మకండి..
- మీడియా ముందు ప్రత్యక్షమైన ట్రంప్

న్యూయార్క్..
ట్రంప్ ఆరోగ్యంగా లేరంటూ అమెరికా అధ్యక్షుడు అనారోగ్యంగా ఉన్నారని సోషల్‌మీడియాలో ఇటీవల రకరకాల ప్రచారాలు జరిగాయి. కొద్దిరోజులుగా ట్రంప్ బహిరంగంగా కనిపించకుండా ఉండటంతో తీవ్ర సందేహాలు, అనుమానాలు వ్యక్తమయ్యాయి. పైగా ఆయన కుడిచేతిపై గాయాలతో కనిపించడం ఈ అనుమానాలను మరింత పెంచింది. వీటన్నింటిపై తాజాగా ట్రంప్ స్పందించారు. తాజాగా ఓవల్ ఆఫీసులో మీడియా ముందుకొచ్చిన ఆయన.. వాటన్నింటినీ ఫేక్ న్యూస్ అని ఆయన కొట్టిపారేశారు. చాలా రోజుల తర్వాత మంగళవారం నాడు మీడియా ముందుకు వచ్చిన ట్రంప్‌ను కొంతమంది రిపోర్టర్లు ఆయన ఆరోగ్యంపై ప్రశ్నించారు. ' మీరు చనిపోయారని సోషల్

-మిగతా 3 లో



## ట్రంప్ టారిఫ్స్ వేళ రష్యాతో భారత్ మరో భారీ డీల్..?

- మరిన్ని ఎస్-400 కోసం చర్చలు

న్యూఢిల్లీ
అమెరికాతో టారిఫ్స్ యుద్ధం, పాక్‌తో ఉద్రిక్తతల వేళ భారత రక్షణ వ్యవస్థను మరింత పటిష్ఠం చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక చర్యలు తీసుకుంటోంది. ఇందులో భాగంగానే ప్రపంచంలోనే అత్యంత శక్తిమంతమైన గగనతల రక్షణ వ్యవస్థగా పేరుగాంచిన ఎస్-400 ఎయిర్ డిఫెన్స్ మిస్సైల్ సిస్టమ్ అదనపు యూనిట్స్‌ని రష్యా నుంచి మరిన్ని కొనుగోలు చేసేందుకు సిద్ధమైంది. ఈ విషయమై మాస్కోతో చర్చలు ప్రారంభించింది. ఈ మేరకు రష్యా అధికారులను ఊటంకిస్తూ అక్కడి మీడియా వెల్లడించింది. భారత్ అదనపు ఎస్-400 వ్యవస్థల కొనుగోళ్లకు రష్యా తో చర్చలు జరుపుతున్నట్లు పేర్కొంది.భారత్ ఇప్పటికే ఎస్-400 వ్యవస్థలను ఉపయోగిస్తున్న విషయం తెలిసిందే. ఇటీవలే పాకిస్థాన్‌తో ఘర్షణల సమయంలో ఈ ఎస్-400 గగనతల రక్షణ వ్యవస్థ సమర్థవంతంగా పనిచేసింది.

-మిగతా 3 లో

# ఇందిరమ్మ ఇల్లు లేని ఊరు ఉండదు

## కాంగ్రెస్ అంటేనే పేదలపక్షం

- ఇందిరమ్మ ఇళ్ల బాధ్యతను నెరవేరుస్తున్న పొంగులేటి
- పదేళ్లుగా లేని రేషన్ కార్డులు ఇచ్చాం
- పేదలందరికి సన్నబియ్యం సరఫరా
- బీఆర్ఎస్ సచ్చిన పాము..దానిని మళ్లీమళ్లీ చంపడమెందుకు?
- లక్షకోట్లను పంచుకోవడంలో కేసీఆర్ కుటుంబంలో కలహాలు
- కత్తులతో ఒకరినొకరు పొడుచుకుంటున్నారు
- వారి పంచాయితీలో తలదూర్చే సమయం మాకెక్కడిది
- ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభంలో సీఎం రేవంత్ రెడ్డి

భద్రాద్రి కొత్తగూడెం -ప్రజా స్వేచ్ఛ
హనుమాన్ గుడి లేని ఊరు ఉండొచ్చు గానీ.. ఇందిరమ్మ ఇల్లు లేని ఊరు ఉండదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. పేదలందరికీ ఇళ్లు వచ్చేలా చేయాలన్నా.. ధరణి భూతం నుంచి రైతులకు విముక్తి కల్పించాలన్నా సమర్థుడైన మంత్రి కావాలని భావించా. అందుకే, పార్టీ అధిష్ఠానాన్ని ఒప్పించి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి గృహనిర్మాణ, రెవెన్యూ శాఖలు అప్పగించా. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ కార్యక్రమాన్ని మంత్రి పొంగులేటి విజయవంతం చేశారని అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం బెండాలపాడులో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ఏర్పాటు చేసిన గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం దామరచర్లలో నిర్వహించిన బహిరంగసభలో సీఎం ప్రసంగించారు.
ఇల్లులేని ప్రతి పేదవాడికి ఇల్లు ఇస్తామని గతంలో వైఎస్ఆర్ ప్రకటించారు. రాష్ట్రంలో 2004 నుంచి 2014 మధ్య 22 లక్షల ఇందిరమ్మ ఇళ్లను కాంగ్రెస్ ప్రభుత్వం కట్టించి ఇచ్చింది.
ఇందిరమ్మ ఇళ్లలోకి పేదలు ప్రవేశించినప్పుడు వచ్చే ఆనందం వెలకట్టలేనిది. పేదల కష్టాలు మాకు

-మిగతా 3 లో





## కాంగ్రెస్ పార్టీది దండుపాళ్యం బ్యాచ్

- ప్రజలకు దమ్మిడీ మేలు చేసేది కాదు
- కాంగ్రెస్‌పై మరోమారు కేటీఆర్ విమర్శలు

హైదరాబాద్ -ప్రజా స్వేచ్ఛ
కాంగ్రెస్ పార్టీది దండుపాళ్యం బ్యాచ్ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇది ఎత్తుకుపోయే బ్యాచ్ తప్ప ఇచ్చే బ్యాచ్ కాదని కేటీఆర్ విమర్శించారు. ఖమ్మం జిల్లాకు చెందిన కాంగ్రెస్ నేత ఊకంటి ప్రభాకర్ రావుతో పాటు– 300 మంది కార్యకర్తలు కేటీఆర్ సమక్షంలో చేరారు. దమ్మున్న నాయకుడు ఉంటే దమ్మిడి లేకున్నా సంక్షేమ పథకాలు ఆగవు. చిత్తశుద్ధి గల్ల ప్రభుత్వం ఉంటే

-మిగతా 3 లో

## కాళేశ్వరం కేసు పక్కదారి కోసమే బీఆర్ఎస్ డ్రామా

- కాళేశ్వరం అవినీతిపై కావాలనే కాలయాపన
- ఫోన్ ట్యాపింగ్ పై ఎందుకు అడగడం లేదు
- మీడియాతో మంత్రి బండి సంజయ్



కరీంనగర్, – -ప్రజా స్వేచ్ఛ
కాళేశ్వరం అవినీతిపై ఎన్డీఎస్ఏ, విజిలెన్స్ రిపోర్టులు వచ్చాక కూడా కాలయాపన చేశారని, ఇప్పుడు సీబీఐకి అప్పగిస్తున్నారని కేంద్రమంత్రి బండి సంజయ్ విమర్శించారు. మరి ఫోన్ ట్యాపింగ్ కేసును సీబీఐకి ఎందుకు ఇవ్వట్లేదో చెప్పాలని డిమాండ్ చేశారు. కవిత భారత రాష్ట్ర సమితికి రాజీనామా చేస్తే ఏంటని ప్రశ్నించారు. కాళేశ్వరం నుంచి దృష్టి మరల్చేందుకే కవిత అంశం ముందుకు వచ్చిందన్నారు. కాళేశ్వరం, గొర్రెలు, బర్రెల కుంభకోణంపై చర్చ జరగాలని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్

-మిగతా 3 లో

## 6న హైదరాబాద్ గణేష్ నిమజ్జనం

### హాజరవుతున్న హోంమంత్రి అమిత్ షా

హైదరాబాద్, -ప్రజా స్వేచ్ఛ
హైదరాబాద్‌లో నిర్వహించే గణేశ్ నిమజ్జనంలో పాల్గొనేందుకు ఈ నెల 6న కేంద్ర హోంశాఖమంత్రి అమిత్ షా రానున్నారు. మోజంజాహి మార్కెట్ వద్ద గణేశ్ విగ్రహాలకు స్వాగతం పలికి ప్రసంగిస్తారు. ఆరోజు మధ్యాహ్నం 1:10కి ప్రత్యేక విమానంలో బేగంపేట విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడి నుంచి నేరుగా ఐటీసీ కాకతీయకు చేరుకుంటారు. భోజన విరామం అనంతరం మధ్యాహ్నం 2 నుంచి 3 గంటల వరకు బీజేపీ ముఖ్య నేతలతో భేటీ–కానున్నారు. రాష్ట్రంలో నెలకొన్న తాజా రాజకీయ పరిస్థితులు, పార్టీ బలోపేతం, స్థానిక సంస్థల ఎన్నికల

-మిగతా 3 లో





## విదేశాల నుంచి ఆగిన యూరియా దిగుమతులు

- కొరత అందుకేనని వెల్లడించిన కేంద్రం
- వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల

న్యూఢిల్లీ, -ప్రజా స్వేచ్ఛ
యుద్దాల కారణంగా కేంద్రం ఇతర దేశాల నుంచి యూరియా దిగుమతి చేసుకోలేదని, అందువల్లనే కొరత ఏర్పడిందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. దిల్లీలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలో యూరియా సరైన సమయంలో ఉత్పత్తి చేయలేదన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న కొరత తెలంగాణను కూడా పీడిస్తోందని పేర్కొన్నారు. రాష్ట్రానికి 9.8 లక్షల టన్నుల్లో 5.3

-మిగతా 3 లో



## కేసీఆర్‌కు కూతురుకన్నా పార్టీయే ముఖ్యం

- మాజీమంత్రి మల్లారెడ్డి వ్యాఖ్య

హైదరాబాద్,
కెసిఆర్‌కు కూతురుకన్నా, పార్టీ ముఖ్యమని, అందుకే సస్పెండ్ చేశారని భారత రాష్ట్ర సమితి నుంచి ఎమ్మెల్సీ కవిత సస్పెన్షన్‌పై ఆ పార్టీ నేత, మాజీ మంత్రి మల్లారెడ్డి స్పందించారు. పార్టీని ధిక్కరించిన ఆమెపై వేటు వేయడం సరైన నిర్ణయమేనని చెప్పారు. బోయిన్‌పల్లిలో శ్రీవెంకటేశ్వర లారీ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన గణనాథుడి ప్రత్యేక పూజా కార్యక్రమంలో మల్లారెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్‌కు కుమార్తె, కుమారుడు ముఖ్యం కాదు.. ఆయనకు పార్టీయే ముఖ్యం. దేశవ్యాప్తంగా ఇలాంటి సస్పెన్షన్లు ప్రతి పార్టీలో జరిగాయి. ప్రతి కుటుంబంలో గొడవలు సహజం. తెలంగాణ ప్రజలే కేసీఆర్‌కు ముఖ్యం. తన కుమార్తె, కుమారుడి

-మిగతా 3 లో

# బీఆర్ఎస్‌కు కవిత గుడ్‌బై

## ఎమ్మెల్సీ పదవికీ రాజీనామా చేస్తూ స్పీకర్‌కు లేఖ




- ఎమ్మెల్సీ పదవికీ రాజీనామా చేస్తూ స్పీకర్‌కు లేఖ
- చుట్టూ ఏం జరుగుతుందో తెలుసుకోవాలంటూ కేసీఆర్‌కు విజ్ఞప్తి
- హరీశ్‌రావు ట్రబుల్ షూటర్ కాదు.. ట్రబుల్ క్రియేటర్ అంటూ ఎద్దేవా
- ఆరడుగుల బుల్లెట్ ఇప్పుడు తనను గాయపరిచిందంటూ ఆవేదన
- మున్ముందు అందర్నీ గాయపరుస్తుందని హెచ్చరిక
- సంతోశ్‌కు ధనదాహం ఎక్కువని ఆరోపణ
- ఏ పార్టీలోకి వెళ్లేది లేదు
- అందరితో మాట్లాడాకే భవిష్యత్ కార్యాచరణ

హైదరాబాద్
మాజీ సీఎం కేసీఆర్ తనయ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత బీఆర్ఎస్‌కు గుడ్ బై చెప్పారు. పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీమా చేస్తున్నట్టు ఆమె ప్రకటించారు. తన ఎమ్మెల్సీ పదవికి కూడా కవిత రాజీనామా చేశారు. పార్టీకి రాజీనామా చేసిన లేఖను తెలంగాణ భవన్ ఇన్‌ఛార్జి రావుల చంద్రశేఖరరెడ్డికి, ఎమ్మెల్సీ పదవికి సంబంధించిన రాజీనామా లేఖను మండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డికి పంపారు. బుధవారం హైదరాబాద్‌లోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడుతూ రాజీనామా గురించి ప్రస్తావించారు. ఇప్పటి వరకు పార్టీలో తనపై జరిగిన కుట్రలు,

-మిగతా 3 లో

## పరేడ్‌లో భారీ అణు క్షిపణిని ప్రదర్శించిన చైనా..

### వామ్మో అది అంత పవర్‌ఫుల్లా..!




న్యూఢిల్లీ, -ప్రజా స్వేచ్ఛ
పొరుగు దేశం చైనా తన అమ్ములపొదిలోని అత్యాధునికమైన భారీ అణు క్షిపణి ని ప్రదర్శించింది. విక్టరీ డే మిలిటరీ పరేడ్ లో ఈ క్షిపణిని ప్రదర్శించి, ప్రపంచ దేశాలను ఆశ్చర్యానికి గురిచేసింది. ఈ భారీ అణు క్షిపణిని 'డీఎఫ్–5సీ గా వ్యవహరిస్తున్నట్లు అంతర్జాతీయ మీడియా సంస్థ గ్లోబల్ టైమ్స్ పేర్కొంది. ఈ సరికొత్త మిసైల్

-మిగతా 3 లో

# చట్టాలు చేసేది గవర్నర్లు కాదు

**-అది రాష్ట్ర అసెంబ్లీల పరిధిలోనిది**
**-సుప్రీంకోర్టులో రాష్ట్రాల వాదన**



**న్యూఢిల్లీ, -ప్రజా స్వేచ్ఛ**
చట్టాలు చేయడం అసెంబ్లీల పరిధిలోకి మాత్రమే వస్తుందని, ఆ ప్రక్రియలో గవర్నర్లకు ఎటువంటి పాత్ర ఉండదని రాష్ట్ర ప్రభుత్వాలు బుధవారం సుప్రీంకోర్టులో వాదించాయి. రాష్ట్ర అసెంబ్లీలు ఆమోదించిన బిల్లులకు సమ్మతి తెలియచేసేందుకు గవర్నర్లు, రాష్ట్రపతికి గడువు విధించడంపై వివిధ రాష్ట్రాలు దాఖలు చేసిన పిటిషన్లపై భారత ప్రధాన న్యాయమూర్తి(సీజేఐ) గవాయ్ నేతృత్వంలోని ఐదుగురు న్యాయమూర్తుల ధర్మాసనం బుధవారం ఏడవ రోజు విచారణ కొనసాగించింది. ధర్మాసనం పశ్చిమ బెంగాల్, తెలంగాణ, హిమాచల్ ప్రదేశ్ ప్రభుత్వాల వాదనలు ఆలకించింది.బిల్లులను నిరవధికంగా పెండింగ్‌లో పెట్టే విచక్షణాధికారం గవర్నర్లకు ఉండడాన్ని ఈ రాష్ట్రాలు తీవ్రంగా వ్యతిరేకించాయి. పశ్చిమ బెంగాల్ తరఫున సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ వాదనలు వినిపిస్తూ రాష్ట్ర అసెంబ్లీలు ఆమోదించిన బిల్లులపై గవర్నర్లు తప్పనిసరిగా సంతకం చేయాలని చెప్పారు. అసెంబ్లీ ఆమోదించిన చట్టం రాజ్యాంగానికి వ్యతిరేకంగా ఉంటే కేంద్రం ఆ చట్టాన్ని రద్దు చేయవచ్చని లేదా కోర్టులో సవాలు చేయవచ్చని ఆయన తెలిపారు. కాని ప్రజాభీష్టాన్ని గవర్నర్ అడ్డుకోలేరని ఆయన స్పష్టం చేశారు. తన వ్యక్తిగత సంతృప్తి ఆధారంగా గవర్నర్లు బిల్లులను పెండింగ్‌లో పెట్టడానికి అనుమతిస్తున్నట్లు ఆర్టికల్ 200లో ఏ నిబంధన చెప్పలేదని ఆయన వాదించారు. బిల్లులను గవర్నర్లు అడ్డుకోవడం వల్ల కేంద్రం-రాష్ట్ర మధ్య ఘర్షణలను పెంచుతుందని, ప్రజాస్వామ్యానికి ఇది ముప్పుగా పరిణమించగలదని హిమాచల్ ప్రదేశ్ తరఫున సీనియర్ న్యాయవాది ఆనంద్ శర్మ హెచ్చరించారు. కర్ణాటక తరఫున సీనియర్ న్యాయవాది గోపాల్ సుబ్రహ్మణ్యం కూడా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తూ రాష్ట్రాలలో రెండు ప్రభుత్వ వ్యవస్థలు ఉండరాదని వాదించారు. రెండు రాజ్యాంగపరమైన పరిస్థితులలో తప్పించి గవర్నర్లు రాష్ట్ర మంత్రిమండలి సూచన మేరకు పనిచేయాల్సి ఉంటుందని ఆయన తెలిపారు. కాగా, అసెంబ్లీలు ఆమోదించిన బిల్లులను గవర్నర్లు నిరవధికంగా పెండింగ్‌లో ఉంచలేరని ధర్మాసనం నిర్ద్వంద్వంగా తెలిపింది.

# పంజాబ్ అతలాకుతలం

**రాష్ట్రాన్ని ముంచెత్తుతున్న వరదలు**
**1988 తర్వాత ఇదే అత్యధికం**




**చండీగఢ్, -ప్రజా స్వేచ్ఛ**
భారీ వరదలు పంజాబ్‌ను అతలాకుతలం చేస్తున్నాయి. 1988 తర్వాత రాష్ట్రంలో ఇంత తీవ్రంగా వరదలు రావడం ఇదే మొదటిసారి. ఈ భారీ వరదల ప్రభావం 23 జిల్లాలపై పడింది. 37 మంది మరణించగా, 3.5 లక్షల మంది నిరాశ్రయులయ్యారు.హిమాచల్ ప్రదేశ్, జమ్ముకశ్మీర్‌లో భారీగా వానలు పడటంతో సట్లెజ్, బియాస్, రావి వంటి నదులు పొంగిపొర్లడంతో పంజాబ్‌లో 1,655 గ్రామాలపై వరద ప్రభావం పడింది. 1.48 లక్షల హెక్టార్లలో పంట నాశనమైంది. లక్షలాది ఎకరాలు 8 నుంచి 10 అడుగుల నీటిలో మునిగాయి. వేలాది ఇళ్లు ధ్వంసమయ్యాయి. అనేక గ్రామాలు వరద నీటిలో మునిగాయి. వరద నీటిలో చిక్కుకున్న వారిని పడవల ద్వారా సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. పలు చోట్ల పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేశారు.

# భారత ఐటీపై ట్రంప్ కత్తి?

## భారత్‌ను ఆర్థికంగా దెబ్బతీసేందుకు యత్నం

**విదేశీ టెకీలు, ఔట్‌సోర్సింగ్ సేవలే ప్రధాన టార్గెట్**




**న్యూఢిల్లీ, -ప్రజా స్వేచ్ఛ**
భారతీయ వస్తువులపై భారీ సుంకాలను విధించిన తర్వాత మరో కొత్త రంగంపై సుంకాలు విధించే అంశాన్ని అమెరికా ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు కనపడుతోంది. ఐటీ సేవలు, విదేశాల్లో ఉండి పనిచేసే టెకీలు, ఔట్‌సోర్సు ద్వారా సాగే వ్యాపార కార్యకలాపాలు తదితర ఐటీ రంగానికి చెందిన సేవలపై ట్రంప్ ప్రభుత్వం సుంకాలు విధించే అవకాశం ఉన్నది. హెచ్-1బీ వీసా ప్రోగ్రామ్ ప్రక్షాళన, గ్రీన్‌కార్డుదారులు, తాత్కాలిక వీసా ఉద్యోగులు పంపించే సొమ్ముపై సుంకం పెంపు వంటి ప్రతిపాదనలను కూడా అమలు చేయడం ద్వారా భారత్‌ను ఆర్థికంగా దెబ్బతీయాలని ట్రంప్ సర్కార్ యోచిస్తున్నట్లు తెలుస్తోంది. సిలికాన్ వ్యాలీ, అమెరికాలో ఐటీ బూమ్ మీద ఆధారపడిన ఇంజనీర్లు, కోడింగ్ నిపుణులు, విద్యార్థులతోసహా భారతీయ మానవ వనరులను అడ్డుకోవడమే లక్ష్యంగా అమెరికా పావులు కదుపుతున్నట్లు సమాచారం. అన్ని ఔట్‌సోర్సింగ్‌లపై సుంకాలు విధించాలని, వస్తువుల తరహాలోనే అమెరికాకు ఎక్కడో ఉండి సేవలు అందచేస్తూ లాభపడుతున్నందుకు ఇతర దేశాలు మూల్యం చెల్లించుకోవాలని కన్జర్వేటివ్ వ్యాఖ్యాత జాక్ పోసోబీక్ ఎక్స్‌లో పెట్టిన పోస్టుతో ఈ చర్చ ఆసక్తికరంగా మారింది.

**భారత టెక్ కంపెనీలపై ప్రభావం**
విదేశాల్లో ఉండి అమెరికా కంపెనీల కోసం పనిచేసే ఐటీ ఉద్యోగులపై సుంకాలు విధించడం వల్ల అమెరికా కంపెనీలకు ఐటీ, బ్యాక్ ఆఫీసు సర్వీసులు సమకూర్చడంలో ఖర్చు పెరిగిపోయి కాంట్రాక్టులపై సంస్థలు పునరాలోచనలో పడడం, ధరలు పెంచడం లేదా దేశీయంగా ఉద్యోగుల సేవలు పొందడం వంటి పరిణామాలు సంభవించే అవకాశం ఉంది. ట్రంప్ ప్రభుత్వం ఈ చర్యలు చేపడితే సైప్లై చెయిన్ తెగిపోయి ప్రాజెక్టులు జాప్యం కావడంతోపాటు అమెరికన్ మార్కెట్‌పై పూర్తిగా ఆధారపడిన భారతీయ ఐటీ కంపెనీలకు లాభాల శాతం తగ్గిపోయే అవకాశం కూడా ఉంది. ఐటీ, సేవల రంగం భారత్ ఆర్థిక వ్యవస్థలో ప్రముఖ పాత్ర పోషిస్తున్నాయి. ఏటా లక్షలాదిమంది ఇంజనీరింగ్, కంప్యూటర్ సైన్స్ గ్రాడ్యుయేట్లు ఉద్యోగ రంగంలోకి ప్రవేశించి ఐటీ, ఔట్‌సోర్సింగ్ సంస్థలకు కొత్త నైపుణ్యాన్ని అందచేస్తున్నారు. ఇన్ఫోసిస్, టీసీఎస్, విప్రో, కాగ్నిజెంట్, హెచ్‌సీఎల్ వంటి ప్రముఖ కంపెనీలు హెచ్-1బీ వీసాలను ప్రధానంగా స్పాన్సర్ చేస్తున్నాయి. దీంతో అమెరికాలో టెకీలు ఉద్యోగాలు పొంది ప్రయోజనం పొందుతున్నారు. అమెరికాకు భారత్ నుంచి భారీ స్థాయిలో ఎగుమతి అయ్యేవి వస్తువులు కాదని, సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు, డాటా సైంటిస్టులు, కన్సల్టెంట్లు, విద్యార్థులని నిపుణులు చెబుతున్నారు. ఈ రంగంపై సేవా పన్ను విధించిన పక్షంలో అది ఉద్యోగులపైనే కాకుండా భారతీయ ఆర్థిక వ్యవస్థపై కూడా పెను ప్రభావాన్ని చూపే అవకాశం ఉంది. ఆర్థిక ప్రభావాల కన్నా అధికంగా రెండు దేశాల మధ్య సంబంధాలు దెబ్బతినిప్రతిభావంతులైన ఉద్యోగుల బదిలీ ఆగిపోయి భారతీయ కంపెనీలు తమ మార్కెట్లను మళ్లించుకోవలసిన పరిస్థితి ఏర్పడుతుంది.

# ఎలుకలు కొరికి ఇద్దరు శిశువులు మృతి

**బీజేపీ పాలిత మధ్యప్రదేశ్‌లో దారుణం**



**భోపాల్ -ప్రజా స్వేచ్ఛ**
ఎలుకలు కొరకడంతో ఇద్దరు నవజాత శిశువులు మరణించిన దారుణ ఘటనలు బీజేపీ పాలిత మధ్యప్రదేశ్‌లోని ప్రభుత్వ దవాఖానలో చోటుచేసుకున్నాయి. రెండు రోజుల వ్యవధిలో ఇండోర్‌లోని మహరాజ యశ్వంత్‌రావు ప్రభుత్వ దవాఖానలో ఈ దారుణాలు జరిగాయి. దవాఖానలోని నియోనాటల్ ఇంటెన్సివ్ కేర్ యూనిట్‌లో చికిత్స అందిస్తున్న దెవాస్ నుంచి రెఫర్ చేసిన ఒక బాలుడు, ఖాండ్వాకు చెందిన బాలికను ఎలుకలు కొరకడంతో మరణించారు.కాగా, ఈ నవజాత శిశువులిద్దరూ పుట్టుకతో వచ్చిన అనారోగ్య లక్షణాల వల్లే తప్ప ఎలుక కాటు వల్ల చనిపోలేదని డాక్టర్లు తెలిపారు. ఇద్దరి శరీరాలపై ఎలుక కాట్లు ఉన్న మాట వాస్తవమేనని చెప్పారు. నవజాత శిశువులను ఉంచే నియోనాటల్ ఇంటెన్సివ్ కేర్ యూనిట్‌లో ఒక పెద్ద ఎలుక తిరుగుతున్న మాట వాస్తవమేనని దవాఖాన సిబ్బంది అంగీకరించారు.

# ఏఐలో టైమ్స్ 100 ప్రభావశీలురలో చెన్నై ప్రొఫెసర్

**చెన్నై -ప్రజా స్వేచ్ఛ**



ఐఐటీ మద్రాస్ అసోసియేట్ ప్రొఫెసర్ మితేశ్ ఖాప్రాకు అత్యంత అరుదైన గౌరవం లభించింది. ప్రతిష్ఠాత్మక టైమ్ మ్యాగజైన్ ప్రకటించిన కృత్రిమ మేధ (ఏఐ)లో అత్యంత ప్రభావశీలురు 100 మందిలో ఒకరిగా ఆయన నిలిచారు.ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్, ఓపెన్‌ఏఐ సీఈఓ శామ్ ఆల్ట్‌మన్‌ల సరసన చోటు దక్కించుకున్నారు. నేచురల్ లాంగ్వేజ్ ప్రాసెసింగ్, మెషిన్ లెర్నింగ్‌లో పరిశోధన చేసినందుకు ఆయనకు ఈ గౌరవం దక్కింది. ముఖ్యంగా ఆయన పరిశోధన భారతీయ భాషలపై సాగింది. ఈ జాబితాలో చోటు దక్కించుకున్న వారిలో చాలా మంది ఏఐ కంపెనీలను నడుపుతున్నవారే.

# రూ.1,100 కోట్లకు అమ్ముడుపోయిన నెహ్రూ బంగళా



**న్యూఢిల్లీ: -ప్రజా స్వేచ్ఛ**
మాజీ ప్రధాన మంత్రి జవహర్‌లాల్ నెహ్రూ నివసించిన అధికారిక బంగళాకు రూ. 1,100 కోట్ల ధర పలికింది. ఇది ఢిల్లీలోని లుటియెన్స్ బంగళా జోన్‌లో, 17 యార్క్ రోడ్ (ప్రస్తుతం మోతీలాల్ నెహ్రూ మార్గ్)లో ఉంది. రాజస్థాన్‌కు చెందిన రాజ వంశీకులు రాజ్ కుమారి కక్కర్, బీనా రాణీ ఈ బంగళాను విక్రయించారు.వీరు మొదట రూ. 1,400 కోట్లు డిమాండ్ చేశారు. 3.7 ఎకరాల విస్తీర్ణంలో, 24,000 చదరపు అడుగుల బిల్టప్ ఏరియాతో ఈ బంగళా ఉంది. బెవరేజ్ రంగానికి చెందిన ప్రముఖ భారతీయ పారిశ్రామికవేత్త దీనిని కొనుగోలు చేసినట్లు తెలుస్తున్నది.

# యూకేలో 16 ఏండ్లలోపు వారికి ఎనర్జీ డ్రింక్స్ అమ్మకాలపై నిషేధం!


**లండన్, -ప్రజా స్వేచ్ఛ**




దేశంలో 16 ఏండ్ల లోపు పిల్లలకు ఎనర్జీ డ్రింక్‌ల అమ్మకంపై నిషేధం విధించాలని యూకే ప్రభుత్వం యోచిస్తున్నది. లీటర్‌కు 150 ఎంజీల కెఫిన్ కలిగి ఉన్న అన్ని డ్రింక్‌లను ఇకపై వీరికి అమ్మరు. రెడ్ బుల్, మాన్‌స్టర్, రెలెంట్‌లెస్, ప్రైమ్ తదితర డ్రింక్‌లు ఈ విభాగం కిందకు వస్తాయి. కాగా, కోకా కోల, పెప్సీ, డైట్ కోక్, కాఫీ, టీ వంటి పానీయాలు ఈ నిషేధ జాబితా పరిధిలోకి రావు.పిల్లల్లో ఊబకాయం, నిద్రలేమి, ఒత్తిడి వంటివి తగ్గించడంతో పాటు గత ఏడాది ఎన్నికల సందర్భంగా లేబర్ పార్టీ ఇచ్చిన ఎన్నికల వాగ్దానం మేరకు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోనుంది. అత్యధిక కెఫిన్ ఉన్న ఇలాంటి పానీయాలను పిల్లలకు అమ్మకుండా నిషేధం విధించడం వల్ల వారిలో శారీరక, మానసిక ఒత్తిడి తగ్గుతుందని ఆరోగ్య నిపుణులు పేర్కొంటున్నారు.

# 2 కోట్లపైగా ఫోన్ కనెక్షన్లు బ్లాక్

**మోసపూరిత కార్యకలాపాలపై డీవోటీ చర్యలు**




**న్యూఢిల్లీ -ప్రజా స్వేచ్ఛ**
: మోసపూరిత కార్యకలాపాలకు ఉపయోగిస్తున్న 2 కోట్లకుపైగా ఫోన్ కనెక్షన్లను బ్లాక్ చేసినట్టు కేంద్ర టెలికమ్యూనికేషన్ విభాగం (డీవోటీ) బుధవారం ప్రకటించింది. మోసపూరిత కాల్స్‌ను 97 శాతం తగ్గించగలిగామని డీవోటీ కార్యదర్శి డాక్టర్ నీరజ్ మిట్టల్ మీడియాకు తెలిపారు.డీవోటీ నిర్వహించిన ఓ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, టెలికం సేవల్ని దుర్వినియోగం చేస్తూ ఆర్థిక మోసాలకు పాల్పడేవారి సంఖ్య పెరిగిందని అన్నారు. 'మోసగాళ్లు తమ కాలర్ ఐడీని దాచిపెడుతూ మోసాలకు పాల్పడటమే 'కాల్ స్పూఫింగ్'. వీటిని అడ్డుకునేందుకు ఆర్థిక సంస్థలకు సహాయపడే విధంగా డిజిటల్ ఇంటెలిజెన్స్ వేదికను డీవోటీ అభివృద్ధి చేసింది.

# అమెరికాకు వ్యతిరేకంగా ఆ ముగ్గురూ కుట్ర

**చైనా, ఉత్తర కొరియా, రష్యా అధ్యక్షులపై ట్రంప్ ఆరోపణ**



**వాషింగ్టన్** ముగ్గురు ప్రపంచ నేతలపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విరుచుకుపడ్డారు. చైనాలో జరిగిన అతిపెద్ద కవాతుకు చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్, కిమ్ జోంగ్ ఉన్, పుతిన్ హాజరయ్యారు. వారు కవాతులో పాల్గొంటున్న వేళ.. ముగ్గురూ కలిసి అమెరికాకు వ్యతిరేకంగా కుట్రలు పన్నుతున్నారని ట్రంప్ ఆరోపించారు. మీరు అమెరికాకు వ్యతిరేకంగా కుట్ర పన్నుతున్నందున దయచేసి పుతిన్, కిమ్ జోంగ్ ఉన్‌లకు నా హృదయపూర్వక అభినందనలు తెలియజేయండి' అంటూ సోషల్ మీడియాలో రాశారు.

# ఇందిరమ్మ ఇల్లు లేని ఊరు ఉండదు

(మొదటి తరువాయి)

తెలుసు కాబట్టే .. పేదరికాన్ని రూపుమాపాలని నిర్ణయించుకున్నాం. రాష్ట్ర ప్రజలకు పదేళ్లపాటు-.. కొత్త రేషన్ కార్డులు అంటే ఏంటో తెలియదు. మా ప్రభుత్వం రాగానే లక్షలాది రేషన్ కార్డులు, ఇళ్లు ఇచ్చాం. మేము ఏ బియ్యం తింటున్నామో.. పేదలకూ అవే సన్నబియ్యం ఇస్తున్నాంఅని రేవంత్‌రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ విషనాగు. ఈ పాములో కాలకూట విషం ఉంది. అయితే, ప్రజలు దాని కోరలు ఎప్పుడో పీకేశారని సీఎం రేవంత్‌రెడ్డి తీవ్రంగా విమర్శించారు. హరీష్ రావు సీఎం రేవంత్ రెడ్డితో కుమ్మక్కయ్యారంటూ కవిత చేసిన వ్యాఖ్యలపైనా ఆయన స్పందించారు. లక్ష కోట్లు- దోచుకున్న వ్యక్తి ఇంట్లో కలహాలు మొదలయ్యాయి. పంపకాల్లో తేడాలు వచ్చి ఒకరినొకరు కొట్టుకుంటున్నారు. అక్క, అన్న, చెల్లి, బావ ఒకరినొకరు కత్తులతో పొడుచుకుంటున్నారు. దోపిడీ సొమ్ము వాళ్లింట్లో చిచ్చు పెట్టింది. సంపాదించుకున్న టీవీలు, పేపర్ల కోసం కొట్టుకుంటున్నారు. వాళ్లు వాళ్లు కొట్టు-కుంటూ మాపై నిందలు వేస్తున్నారు. మీ పంచాయితీల్లోకి మమ్మల్ని లాగొద్దు. చచ్చిన పామును మళ్లీ చంపాల్సిన అవసరం మాకేముంది. బీఆర్ఎస్ ను ప్రజలే బొందపెట్టారని సీఎం రేవంత్ మండిపడ్డారు. దామరచర్ల బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ, సొంతిల్లు అనేది ప్రతి పేదవాడి జీవితస్వప్నం అని.. గత పదేళ్లు పేదలకు ప్రభుత్వ ఇళ్లు దక్కలేదని అన్నారు. ఏటా 2 లక్షల ఇళు కట్టినా పదేళ్లలో 20 లక్షల మందికి వచ్చేవని.. కానీ డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు అంటూ గత ప్రభుత్వం ప్రజలను మభ్యపెట్టిందని విమర్శించారు. ఇప్పుడు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల కళ్లలో ఆనందం కనబడుతోంది. అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ తెచ్చిన ధరణికి పాతరేసి భూభారతి తీసుకొచ్చి రైతుల సమస్యలు పరిష్కరించామని వెల్లడించారు. మునుపెన్నడూ లేని విధంగా రేషన్ షాపుల్లో సన్నబియ్యం సరఫరా చేస్తున్నామని అన్నారు. మన పిల్లలు బర్రెలు, గొర్రెలు కాచుకోవాలని కేసీఆర్ పార్టీ వాళ్లు అంటారని.. వాళ్ల పిల్లలు మాత్రం చదువుకుని రాజ్యం ఏలి దోచుకుంటారట అంటూ తీవ్రంగా విమర్శించారు. టీవీలు, పేపర్లు సంపాదించుకున్నారు.. వాటి కోసం కొట్టు-కుంటు-న్నారని ఆరోపించారు. దోపిడీ సొమ్మే ఇవాళ వాళ్ల మధ్య చిచ్చు పెట్టిందని, వాటాల కోసం వాళ్లు వాళ్లు కొట్టుకుంటూ మాపై నిందలు వేస్తున్నారని ఫైర్ అయ్యారు. బీఆర్ఎస్ పార్టీని ప్రజలే బొంద పెట్టారని.. సచ్చిన పామును చంపాల్సిన అవసరం మాకేముందని ఎద్దేవా చేశారు. మీ కుటుంబ పంచాయితీలోకి మమ్మల్ని లాగొద్దని హెచ్చరించారు. బెండాలపాడులో ఇందిరమ్మ ఇళ్ల పైలాన్ ను ఆవిష్కరించారు సీఎం రేవంత్. అనంతరం ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించి లబ్ధిదారులతో కలిసి గృహ ప్రవేశం చేశారు. తెలంగాణ తొలి దశ ఉద్యమం ఖమ్మం జిల్లా పాల్వంచలోనే మొదలైందని, ఖమ్మం జిల్లా ప్రజల తెలంగాణకు దిశ దిశను చూపించారన్నారు. ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు అండగా నిలబడాలని కమ్యూనిస్టులు కాంగ్రెస్‌తో కలిశారు. ఇది ఎన్నికల స్టంట్ కాదు. ప్రజలు ఆలోచన చేయాలి. రోటీ, కప్డా, మకాన్ అనే నినాదాన్ని నాడు ఇందిరమ్మ కొనసాగిస్తే, అదే నినాదాన్ని నేడు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తోంది. దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి గల్లీ గల్లీ.. ఊరు ఊరు తిరిగి ప్రతి పేద వాడికి 25 లక్షల ఇండ్లు కట్టించి ఇచ్చారు. ఇందిరమ్మ ఇండ్లు ఉన్న ఊర్లోనే ఓట్లు- అడుగుతామని 2023 ఎన్నికల్లో కేసీఆర్‌కు సవాలు విసిరా. పేదలు ఇందిరమ్మ ఇళ్లలోకి గృహ ప్రవేశం చేసినప్పుడు కలిగిన ఆనందం నేను జూబ్లీహిల్స్‌లో గృహప్రవేశం చేసిన రోజు కూడా రాలేదన్నారు. 4500 ఇండ్లు కేవలం అశ్వరావు పేటకు ఇచ్చా. కొందరికి పేదరికం అంటే ఎక్స్ కర్షన్.. మేము పేద వర్గంలో పుట్టి పెరిగి, వారితో అన్ని సమానంగా పంచుకున్నాం. పేదలుగా బతకడం మా జీవన విధానం. పేదరికం తెలిసి, కుటుంబ సభ్యులుగా భావించే పార్టీ కాంగ్రెస్ పార్టీ. ఇందిరమ్మను పేద ప్రజల గుండెల్లో అమ్మలా గుడి కట్టుకున్నారు. పేదలు కళ్లు కాయలు కాసేలా వేచి చూసిన గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఎలాంటి సంక్షేమం అందలేదు. ఉమ్మడి ఖమ్మం జిల్లా సమయస్ఫూర్తి కలిగిన జిల్లా. అందుకే ఈ జిల్లా నుంచి ముగ్గురు మంత్రులను చేశాం. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండాలి. పదేళ్లు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి ఉండి ఉంటే పేద వర్గాల కష్టాలు తీరిపోయేవని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కర్యక్రమంలో మంత్రి పొంగులేటి, ఎంపిలు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

## పరేడ్‌లో భారీ అణు క్షిపణిని ప్రదర్శించిన చైనా..

(మొదటి తరువాయి)

రేంజి తెలిస్తే షాకవ్వాల్సిందే. ఎందుకంటే ఈ భూగోళం మొత్తం కూడా ఈ భారీ మిస్సైల్ రేంజిలోకి వస్తుంది. అంటే ఈ భూమండలంలో ఎక్కడున్న లక్ష్యాన్నైనా ఈ భారీ అణుక్షిపణి ధ్వంసం చేయగలదని, అత్యాధునిక గగనతల రక్షణ వ్యవస్థలను సైతం ఛేదించుకొని వెళ్లగలదని నిపుణులు చెబుతున్నారు. డీఎఫ్-5సీ ప్రత్యేకత ఈ క్షిపణిని ఒక్క వాహనంపై తీసుకెళ్లడం సాధ్యం కాదు. దీనిని మూడు భాగాలుగా తరలించి, ఆ తర్వాత అసెంబ్లింగ్ చేసి ప్రయోగిస్తారు. గత డీఎఫ్-5 కన్నా డీఎఫ్-5సీని వేగంగా ప్రయోగానికి సిద్ధం చేయవచ్చని అణ్వాయుధ నిపుణుడు ప్రొఫెసర్ యాంగ్ చెంగ్జిన్ వెల్లడించారు. దీన్ని భారీ బొరియ నుంచి కూడా ప్రయోగించవచ్చు. ఈ మిసైల్ భూమిపై ఏ మూలన ఉన్న లక్ష్యాన్ని అయినా ఛేదించగలదు. చైనా ఈ క్షిపణిని ప్రయోగిస్తే శత్రువు ఎక్కడా దాక్కొనే అవకాశమే ఉండదు. శత్రు దేశంలోని భూగర్భ స్థావరాలను కూడా ఇది ఛేదించగలదు. డీఎఫ్-5సీని ప్రయోగించే విధానం కూడా విభిన్నంగా ఉంటుందని యాంగ్ చెప్పారు. ఈ భారీ ఖండాంతర బాలిస్టిక్ క్షిపణి దాడి సమయంలో శబ్దం కంటే 10 రెట్లు వేగంగా ప్రయాణించగలదు. దాంతో ప్రస్తుతం ఉన్న గగనతల రక్షణ వ్యవస్థలకు దీన్ని ఎదుర్కోవడానికి అతి తక్కువ సమయం మాత్రమే ఉంటుంది.

## 6న హైదరాబాద్ గణేశ్ నిమజ్జనం

(మొదటి తరువాయి)

సమాయత్తంపై ఆరా తీయనున్నట్లు- పార్టీ వర్గాలు తెలిపాయి. మధ్యాహ్నం 3 నుంచి 3:30 వరకు భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి 46 ఏళ్ల ప్రయాణంపై ఐటీసీ కాకతీయలో ఏర్పాటు చేసే ఫోటో ఎగ్జిబిషన్‌ను కేంద్ర హోంమంత్రి ప్రారంభించి.. కమిటీ- సభ్యులతో గ్రూప్ ఫోటో దిగనున్నారు. 3:30 నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఎస్ఎస్‌బీ 28వ బెటాలియన్ హెడ్‌క్వార్టర్స్‌కి వర్చువల్‌గా శంకుస్థాపన చేస్తారు. ఐటీసీ కాకతీయ నుంచి సాయంత్రం 4 గంటలకు మెజాంజాహీ మార్కెట్ వినాయక చౌక్‌కు చేరుకుని గణనాథులకు స్వాగతం పలకడంతో పాటు- గణేష్ శోభాయాత్రను ఉద్దేశించి ప్రసంగిస్తారని భాజపా వర్గాలు తెలిపాయి.

## విదేశాల నుంచి ఆగిన యూరియా దిగుమతులు

(మొదటి తరువాయి)

లక్షల టన్నులే సరఫరా చేశారు. ప్రతి నెలలో పంపిణీ చేయాల్సిన యూరియాలో కోత పెట్టారు. సెప్టెంబర్‌లో రావాల్సిన 1.6 లక్షల టన్నులు సరఫరా చేయలేదు. ఇతర దేశాల నుంచి వస్తోన్న యూరియానే సరఫరా చేస్తున్నారు. రామగుండం పరిశ్రమ నుంచి కూడా ఒక్క బస్తా ఇవ్వలేదు. కొరత కారణంగా రాష్ట్ర రైతులు ఆందోళనలో ఉన్నారు. అన్ని పంటలకు సెప్టెంబర్‌లో యూరియా చివరి కోటా వేయాల్సి ఉంటుందన్నారు. ఇటీవల భారీ వర్షాల వల్ల ఆరేడు జిల్లాల్లో అన్ని శాఖల్లో తీవ్ర నష్టం సంభవించింది. రాష్ట్రంలో పంటలు, రోడ్లు, మౌలిక సౌకర్యాలు దెబ్బతిన్నాయి. చేనేత రంగంపై పన్నులు ఉండకూడదని కేంద్రంపై ఒత్తిడి తెస్తున్నాం. వ్యవసాయ పరికరాలపై జీఎస్టీ రద్దు చేయాలని కేంద్రాన్ని కోరుతున్నాం. ఆయిల్‌పామ్ దిగుమతిపై సుంకాలు 40 శాతానికి పెంచాలని తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. భారత రాష్ట్ర సమితి నుంచి కవిత సస్పెన్షన్ వ్యవహారంతో తమకు సంబంధం లేని వ్యవహారం అని తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. కాళేశ్వరం వ్యవహారాన్ని సీబీఐ విచారణకు ఇచ్చినట్లు- తెలిపారు. ఏది ఉన్నా.. వాళ్లే చూసుకుంటారన్నారు. ఇదిలావుంటే ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కలిశారు. ఆయిల్ పామ్ గెలలకు టన్నుకు రూ. 25000 కనీస మద్దతు ధర కల్పించేలా ఆయిల్ పామ్ దిగుమతి సుంకాన్ని 44 శాతానికి పెంచాలని మంత్రి విజ్ఞప్తి.చేశారు. తెలంగాణలోని నారాయణపేట, ములుగు, కొమురంభీం ఆసిఫాబాద్, సంగారెడ్డి, భద్రాద్రి కొత్తగూడం జిల్లాలను ప్రధాన్ మంత్రీ ధన్-ధాన్య కృషి యోజన పథకంలో చేర్చాలని విజ్ఞప్తి చేశారు. వ్యవసాయ యంత్రాలపై, మైక్రో ఇరిగేషన్ పరికరాలపై ఉన్న 12 శాతం జీఎస్టీని మినహాంచాలని విజ్ఞప్తి చేశారు. పాస్పరస్, పొటాషియం, సల్ఫర్ వంటి పోషకాలపై సబ్సిడీ పెంచి యూరియాతో సమానంగా ధరలో సమతుల్యత తీసుకురావాలని మంత్రి తుమ్మల కోరారు.

# బీఆర్‌ఎస్‌కు కవిత గుడ్‌బై

(మొదటి తరువాయి)

వివక్ష గురించి ప్రస్తావిస్తూ తీవ్ర భావోద్వేగానికి లోనయ్యారు. తన తండ్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై తీవ్రమైన ఒత్తిడి తీసుకొచ్చి, తనను బయటకు పంపారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. మాజీ మంత్రి హరీశ్‌రావు, మాజీ ఎంపీ జోగినేపల్లి సంతోశ్‌కుమార్‌లపై కవిత మరోసారి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. వారు అవినీతి పరులు, వారి వల్లే కేసీఆర్‌కు అవినీతి మరక అంటిందంటూ పునరుద్ఘాటిం చారు. బీఆర్ఎస్‌లోని కొందరు (హరీశ్, సంతోశ్) తనపై పని గట్టుకుని దుష్ప్రచారం చేశారని వాపోయారు. డబ్బు ఆలోచన, సంపాదన యావ ఉన్నవాళ్లే తమ ముగ్గుర్ని (కేసీఆర్, కేటీఆర్, కవిత) విడదీశారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో మొదట తనను బయటకు పంపా రంటూ చెప్పుకొచ్చారు. ఇది ఇక్కడితో ఆగదంటూ ఆందోళన వ్యక్తం చేశారు. 'నాన్నా.. మీ వేలు పట్టుకుని ఓనమాలు నేర్చుకున్న దాన్ని, మీ చుట్టూ ఏం జరుగుతోందో దయచేసి తెలుసుకోండి ' అంటూ కేసీఆర్‌ను వేడుకు న్నారు. కేటీఆర్‌కు మున్ముందు ప్రమాదం పొంచి ఉందంటూ హెచ్చరించారు. తద్వారా బీఆర్ఎస్‌ను హస్తగతం చేసుకు నేందుకు కొన్ని శక్తులు కుట్రలు పన్నుతున్నాయని తెలిపారు. తనపై అక్రమ కేసుల నేపథ్యంలో తీహార్ జైల్లో ఐదున్నర నెలలు ఉన్నానని కవిత ఈ సందర్భంగా ఆవేదన వ్యక్తం చేశారు. ఆ తర్వాత క్షేత్రస్థాయిలో బీసీలకు రిజర్వేషన్లు,



గురుకులాల్లోని సమస్యలు, మహిళలకు రూ.2,500 ఆర్థిక సాయం తదితరాంశాలపై తెలంగాణ జాగృతి తరపున పోరాడానని ఆమె గుర్తు చేశారు. వీటితోపాటు తెలంగాణ తల్లి విగ్రహ మార్పు, బనకచర్ల, భద్రాచలం ముంపు ప్రాంత సమస్యలపై అనేక కార్యక్రమా లను నిర్వహించానని తెలిపారు. తనకు పార్టీకి వ్యతిరేకంగా పని చేయాలనే ఆలోచనే ఉంటే గులాబీ కండువా కప్పుకుని, ఇవన్నీ నిర్వహించేదాన్నా? అని ప్రశ్నించారు. అలాంటప్పుడు తనను పార్టీ నుంచి ఎలా బహిష్కరిస్తారని ఆమె నిలదీశారు. ఈ విషయాలపై బీఆర్ఎస్‌లోని పెద్దలంతా ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు. భౌగోళిక తెలంగాణ వస్తే సరిపోతుందా? బంగారు తెలంగాణ అంటే హరీశ్‌రావు, సంతోశ్ ఇళ్లల్లో బంగారం ఉంటే అవుతుందా? సమాజంలో ప్రతి ఒక్కరూ బాగుంటేనే బంగారు తెలంగాణ సాధ్యమవుతుంది కదా? అని ఆమె వ్యాఖ్యానించారు. తాను సామాజిక తెలంగాణ కావాలని అడగటంలో తప్పేముందని ప్రశ్నించారు. ఒక అన్నకు చెల్లిగా, మహిళా ఎమ్మెల్సీగా తనపై కుట్రలు జరుగుతున్నాయంటూ గతంలో తెలంగాణ భవన లో ప్రెస్‌మీట్ పెట్టి చెప్పానని కవిత ఈ సందర్భంగా గుర్తు చేశారు. అయినా వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పట్టించుకోలేదని విమర్శించారు. ఈ విషయంలో కనీసం నాకు ఫోన్ చేసే తీరిక కూడా మీకు లేదా అన్నా? అంటూ ఆమె భావోద్వేగానికి గురయ్యారు. పార్టీలో తనకే న్యాయం జరగనప్పుడు ఇక మామూలు మహిళా కార్యకర్తల పరిస్థితేంటని అడిగారు. తెలంగాణ ఉద్యమంలో హరీశ్‌రావు మొదట్నించీ ఉన్నారన్న వాదనలో వాస్తవం లేదని కొట్టి పారేశారు. 'మా నాన్న టీడీపీని వీడి టీఆర్ఎస్‌ను ఏర్పాటు చేయాలనుకున్నప్పుడు మొదట వ్యతిరేకించింది హరీశ్‌రావే, మనకెందుకు మామా.. ఇవన్నీ, కోటిన్నర ఇస్తామంటున్నారు, తీసుకుని బిజినెస్ చేద్దాం' అంటూ హరీశ్ ఆనాడు తన తండ్రిని వెనక్కులాగేందుకు ప్రయత్నించారని విమర్శిం చారు. 2009లో వైఎస్ రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత, ఆయన్ను కలిసి చర్చలు జరిపిన వారిలో హరీశ్ రావు ముందు వరుసలో ఉన్నారని గుర్తు చేశారు. ఇప్పుడు కూడా సీఎం రేవంత్‌కు ఆయన లొంగిపోయారని ఆరోపిం చారు. ఇటీవల రేవంత్, హరీశ్ ఒకే విమానంలో ప్రయాణించారని తెలిపారు. 'హరీశ్, సంతోశ్ బీఆర్ఎస్‌ను పట్టిపీడిస్తున్న జలగలు ' అంటూ ఆమె ఘాటు వ్యాఖ్యలు చేశారు

## నా ఆరోగ్యం బాగానే ఉంది..

(మొదటి తరువాయి)

మీడియాలో వార్తలు వచ్చాయి.' వాటి గురించి తెలుసా అని అడిగారు. దీనికి ట్రంప్ స్పందిస్తూ.. అవునా, నేనుచనిపోయానని వార్తలు వస్తున్నాయా? నాకు తెలియదు అంటూ వ్యంగ్యంగా బదులిచ్చారు. అవన్నీ వట్టి పుకార్లే అని అని గుర్తించారుగా అని సమాధానం ఇచ్చారు. ఈ వీకెండ్‌లో చాలా ఆరోగ్యంగా ఉన్నానని, వర్జీనియా గోల్ఫ్ క్లబ్‌లో గోల్ఫ్ ఆడానని చెప్పారు. అంతేకాదు 'ట్రూత్' సోషల్‌లో శనివారం నుంచి సోమవారం వరకు 90కి పైగా పోస్టులు కూడా చేశానని వివరించారు. రెండు రోజుల పాటు- తాను ఎలాంటి మీటింగ్‌లు పెట్టలేదని.. అందుకే ఇలాంటి వదంతులు వచ్చాయని పేర్కొన్నారు. గత వారంలో చాలా ప్రెస్‌మీట్‌లు పెట్టాను.. అవన్నీ సక్సెస్ అయ్యాయి. ఆ తర్వాత రెండు రోజుల పాటు- మీటింగ్‌లు పెట్టకపోవడంతో.. ఏదో జరిగిందని అనుకున్నారని వివరించారు. ఇక గత అధ్యక్షుడు జో బైడెన్‌ను కూడా ఈ సందర్భంగా ట్రంప్ ప్రస్తావించారు. బైడెన్ అయితే నెలల తరబడి పబ్లిక్ మీటింగ్‌లు పెట్టకుండా ఉండేవాడని.. అయినా ఎవరూ ఆయన ఆరోగ్యం గురించి ఏమీ అనలేదని అన్నారు. కానీ ఆయన ఆరోగ్య పరిస్థితి అంత గొప్పగా ఏమీ లేదని చెప్పారు. డోనాల్డ్ ట్రంప్ ఆరోగ్యంపై వైట్‌హౌస్ వైద్యులు ఇప్పటికే వివరణ ఇచ్చారు. ట్రంప్ చేతిపై కనిపిస్తున్న మచ్చకు ఆయన తీసుకుంటు-న్న ఆస్పిరిన్ మందే కారణమని తెలిపారు. హ్యాండ్‌షేక్ ఎక్కువగా ఇవ్వడం వల్ల ఆయనకు ఆ మచ్చలు వస్తాయని.. అవి మళ్లీ మాయమవుతాయని పేర్కొన్నారు. ఇక క్రానిక్ వీనస్ ఇన్‌సఫీషియన్సీ కారణంగా ఆయనకు కాళ్ల వాపులు వచ్చాయని చెప్పారు. అవన్నీ సర్దుకున్నాయని చెప్పారు.

## ట్రంప్ టారిఫ్స్ వేళ రష్యాతో భారత్ మరో భారీ డీల్..?

(మొదటి తరువాయి)

పాకిస్థాన్ డ్రోన్లు, మిసైల్స్‌తో దాడికి ప్రయత్నించగా ఎస్-400 సహాయంతో వాటిని భారత్ విజయవంతంగా కూల్చివేసింది. సరిహద్దుల్లో మోహరించిన ఎస్-400 మిస్సైల్ సిస్టమ్ అడ్డుకున్న విషయం తెలిసిందే. ఖచ్చితత్వంతో సరిహద్దు నుంచి వైమానిక ముప్పును ఎదుర్కోవడంలో ఈ వ్యవస్థ సమర్థవంతంగా పని చేసిన నేపథ్యంలో.. భారత్ తన వైమానిక రక్షణ సామర్థ్యాన్ని మరింత విస్తరించేందుకు నిర్ణయం తీసుకుంది.చైనా నుంచి పెరుగుతున్న సైనిక ముప్పును ఎదుర్కొనే లక్ష్యంతో ఎస్-400 ఎయిర్ డిఫెన్స్ మిస్సైల్ వ్యవస్థలను కొనుగోలు చేసేందుకు రష్యాతో ఇండియా 5 బిలియన్ల డాలర్ల ఒప్పందం కుదుర్చుకున్నది. ఈ ఒప్పందం 2018లో కుదిరింది. ఈ ఒప్పందం కింద మొత్తం ఐదు ఎస్-400 వ్యవస్థలను కొనుగోలు చేయాల్సి ఉండగా, కొన్ని కారణాల వల్ల సరఫరాలో జాప్యం జరిగింది. ఈ నేపథ్యంలో భారత్‌కు ఇవ్వాల్సిన మిగిలిన రెండు యూనిట్లను 2026లోగా అందజేసేందుకు కట్టుబడి ఉన్నామని రష్యా ఇటీవలే ప్రకటించిన విషయం తెలిసిందే. ఇప్పుడు ఎస్-400 ఎయిర్ డిఫెన్స్ మిస్సైల్ సిస్టమ్ అదనపు యూనిట్స్ కోసం రష్యాతో భారత్ చర్చలు ప్రారంభించింది.

## కాంగ్రెస్ పార్టీదిదండుపాళ్యం బ్యాచ్

(మొదటి తరువాయి)

పనులు చేస్తది తప్ప సాకులు వెతకదు. ఈ సన్నాసులకు ప్రభుత్వం నడపడం చేతకాదు. ఎంతసేపు ఢిల్లీకి మూటలు పంపడం.. పదవులు కాపాడుకోవాలనే సోయి తప్ప ఇంకోటి లేదు. చివరకు కేసీఆర్‌ను తిట్టాలి అదే వారి పని అని కేటీఆర్ ధ్వజమెత్తారు. బీజేపీ ఎంపీ రఘునందన్ రావు పార్లమెంట్‌లో తెలంగాణలో అప్పులు ఎంత అని ప్రశ్న వేసిండు. పదేండ్లలో కేసీఆర్ ప్రభుత్వం చేసిన అప్పు, వదిలిపెట్టిపోయిన అప్పు మూడున్నర లక్షల కోట్లు- అని కేంద్రం చెప్పింది. అందులో కేసీఆర్ రాకంటే ముందు 72 వేల కోట్ల అప్పు ఉంది. ఆయన వచ్చిన తర్వాత 2 లక్షల 80 వేల కోట్ల అప్పు చేసిండు. ఇది మాత్రమే అప్పు అంటూ కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో స్పష్టంగా చెప్పింది. అయినా కాంగ్రెస్ నేతలకు సిగ్గులేదు. ఒకడు ఆరు లక్షలు అంటడు.. ఇంకొకడు ఏడు లక్షలు అంటడు. ఇంకోడు ఎనిమిది లక్షలు.. నోటికి ఎంత వస్తే అంత మాట్లాడుతున్నాడు.. ఆధారం, ప్రామాణికం, పత్రం అడిగితే లేదంటరు. ఉపన్యాసాలు అదరగొట్టాలి.. మీడియా మేనేజ్‌మెంట్ చేసుకోవాలి.. ఇదే కాంగ్రెస్ నేతల పని. వారి మీదికి దృష్టికి రాకుండా.. డైవర్షన్ గేమ్ ఆడుతున్నారు. కాళేశ్వరం, ఫార్ములా రేస్, విద్యుత్ అంశాల మీద సొల్లు పురాణం తప్ప ప్రజలకు పనికొచ్చే పని చేయలేదు అని కేటీ-ఆర్ నిప్పులు చెరిగారు.పంచాయతీ ఎన్నికలు అయినా, ఢిల్లీ ఎన్నికలు అయినా ఎగరాల్సింది గులాబీ జెండానే. కేసీఆర్ నాయకత్వంలో ముందుకు పోవాలి. చిన్నచిన్న సమస్యలు ఉంటాయి.. వాటిని పకక్కన పెట్టాలి. తెలంగాణ ప్రజల కోసం కేసీఆర్ మళ్లీ సీఎం కావాలి. ప్రజలు ఇవాళ కేసీఆర్‌ను గుర్తు చేసుకుంటు-న్నారు ఎందుకంటే.. మన మధ్యన ఒక పెద్దాయన ఉంటే ఆయన విలువ తెలియదు. ఆయన ఆ పొజిషన్‌లో లేనప్పుడే తెలుస్తుంది. ఎప్పుడైనా చీకటిని చూస్తనే వెలుగు విలువ తెలుస్తుంది. గాడిదను చూస్తేనే గుర్రం విలువ తెలుస్తుంది. ఇవాళ గాడిదలు ఎవరైతే ఉన్నారో వారిని చూసిన తర్వాత కేసీఆర్ విలువ ప్రస్ఫుటంగా తెలుస్తుంది. కాంగ్రెస్ పార్టీకి ఓటేసి మోసపోయామని రైతులు బాధపడుతున్నారు. ఆడబిడ్డల పెళ్లిళ్లకు ఇస్తామన్న తులం బంగారం ఇవ్వడం లేదు.. చివరకు ఇనుము కూడా ఇవ్వరు. ఇది ఎత్తుకుపోయే బ్యాచ్ తప్ప ఇచ్చే బ్యాచ్ కాదు. ఇది దండుపాళ్యం బ్యాచ్.. బంగారం ఇచ్చే బ్యాచ్ అసలే కాదు. ఒక్కొక్క వర్గాన్ని చైతన్యవంతం చేసి.. గెలుపు దిశగా పయనించాలని కేటీఆర్ పిలుపునిచ్చారు.

## కాళేశ్వరం కేసు పక్కదారి కోసమే బీఆర్ఎస్ డ్రామా

(మొదటి తరువాయి)

అవకతవకలపై సీబీఐ వేయాలని తొలుత డిమాండ్ చేసింది తామేనని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ స్పష్టం చేశారు. అయితే తమ డిమాండ్‌పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెండేళ్ల కాలయాపన చేశారని మండిపడ్డారు. బుధవారం కరీంనగర్‌లో కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ.. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ రిపోర్ట్ ఆధారంగా సీబీఐ విచారణ ఎలా చేస్తుందంటూ ఆయన సందేహం వ్యక్తం చేశారు. కమిషన్ రిపోర్ట్ బీఆర్ఎస్ చేతిలో పెట్టి.. సీబీఐతో విచారణా అని ఆయన వ్యంగ్యంగా ప్రశ్నించారు. ఘోష్ కమిషన్ రిపోర్ట్ బీఆర్ఎస్‌కు ఇచ్చి.. దొంగ చేతికి సీఎం రేవంత్ రెడ్డి తాళాలు ఇచ్చారంటూ ఎద్దేవా చేశారు. కాళేశ్వరంలో అవినీతి జరిగిందంటూ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ బిడ్డ కవిత చెప్పిందని ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ గుర్తు చేశారు. కేసీఆర్ బిడ్డ రాజీనామా చేస్తే ఏమవుతుందంటూ కేంద్ర మంత్రి బండి సంజయ్ సందేహం వ్యక్తం చేశారు. కవితను సస్పెండ్ చేస్తే ఎం? చేయకపోతే ఎం? అంటూ అభిప్రాయపడ్డారు. పార్టీ అంతర్గత వ్యవహారాన్ని కావాలనే బయటకు తెచ్చారని ఆయన పేర్కొన్నారు. కాళేశ్వరం అవినీతిని డైవర్ట్ చేయడానికే.. తెరపైకి కవిత అంశం తీసుకు వచ్చారని కేంద్ర మంత్రి సంజయ్ విశ్లేషించారు. కవిత ఎపిసోడ్‌తో తెలంగాణకు ఏమైనా లాభం ఉందా? అంటూ బండి సంజయ్ ప్రశ్నించారు.

## కేసీఆర్‌కు కూతురుకన్నా పార్టీయే ముఖ్యం

(మొదటి తరువాయి)

కోసం పార్టీని ఆయన నాశనం చేసుకోలేరు. కాళేశ్వరంపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ఈ విషయంలో సీబీఐ మాత్రమే కాదు.. ఎవరూ ఏమీ చేయలేరు. సీబీఐ పేరుతో కేసీఆర్‌ను ఇబ్బంది పెట్టాలనుకోవడం సరికాదు. ఆయనలాంటి గొప్ప వ్యక్తి తెలంగాణ నాయకుడిగా ఉండటం మనందరి అదృష్టం. కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం అంశంపై ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ డ్రామాలు చేస్తోందని మల్లారెడ్డి విమర్శించారు.

## సంపాదకీయం

# అవినీతి కారణంగా బిఆర్ఎస్ అంతర్ధానం

బిఆర్ఎస్‌లో అవినీతి ఉందని, పాలనను అడ్డంపెట్టుకుని అందరూ బాగా సంపాదించారని కవిత వ్యాఖ్యల వల్ల మరింత స్పష్టం అయ్యింది. హరీష్ రావు, సంతోష్ రావులు బాగా సంపాదించారని కవితే స్వయంగా ఆరోపిస్తున్నారు. వారే మీడియాను ఆడిస్తున్నారని కూడా చెప్పారు. కెసిఆర్ కుటుంబాన్ని విచ్ఛిన్నం చేయడమే వారి లక్ష్యం అని కూడా ఆమె చెప్పారు. మొత్తంగా ఇదంతా బిఆర్ఎస్‌లో అంతర్గత సమస్యలకు కారణంగా చూడాలి. అన్నింటికీ మించి కెసిఆర్ కేవలం ఫామ్‌హౌజ్‌కే పరిమితంకావడం, అధికారం పోగానే ప్రజల్లోకి రాకపోవడం వల్ల పార్టీ పతనానికి చేరిందని చెప్పాలి. అధికారం ఉండగా అవినీతిలో మునిగారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను కాలరాశారు. అధికారం, డబ్బుతో విర్రవీగారు. తాను అచేతనంగా మారడంతో సమస్యలు వస్తున్నాయని ఇప్పుడు కెసిఆర్ గుర్తించడం లేదు. తాను కట్టిన కాళేశ్వరం సకల సమస్యలకు సమాధానమని చెప్పిన నేత, దానిని ఎదుర్కొనేందుకు ముందుకు రాలేదు. అసెంబ్లీకి ముఖం చాటేశారు. ఇదంతా కేవలం ఏడాదిన్నరలో పార్టీ పూర్తిగా తుడిచిపెట్టుకుపోయే దశకు చేరుకోవడానికి కేవలం కెసిఆర్ స్వయంకృతం తప్ప మరోటి కాదు. నాయకుడు అన్న వాడు ఎప్పుడూ ఉత్సాహంగా ముందుకు సాగాలి. అవినీతిని ఎదుర్కోవాలి. అధికారం ఉంటే అనుభవించమే కాదు...అవమానాలు వచ్చినా ధైర్యంగా నిలబడాలి. అప్పుడే నేతగా ప్రజలు గుర్తిస్తారు. కవిత వ్యవహారంతోఇప్పుడు బిఆర్ఎస్ అవినీతి పతాక స్థాయిలో కనిపిస్తోంది. అనేక పథకాల ద్వారా పార్టీలో ఉన్నవారు ఎంతగా సంపాదించారో ప్రజలకు అర్థం అయ్యింది. ప్రాంతీయ పార్టీలు అన్నీ తట్టుకుని నిలబడగలగాలంటే నేత అన్నవాడు గట్టిగా ఉండాలి. కానీ కెసిఆర్ తనకు నచ్చిన విధంగా ఉంటూ వచ్చాడు. అధికారం ఉన్నప్పుడు నడిచింది. కానీ ఇప్పుడు నడవదు. అందుకే బిఆర్ఎస్ మనుగడ అన్నది ప్రశ్నార్థకంగా మారింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సీఎంగా మూడు దశాబ్దాల క్రితం ప్రమాణ స్వీకారం చేసిన చంద్రబాబునాయుడు ఇంకా అదే ఉత్సాహంతో ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. తనను జైలులో వేసినా గట్టిగా నిలబడి కొట్లాడాడు. పార్టీలో కార్యకర్తలకు, నేతలకు ధైర్యం ఇచ్చాడు. తరిగి పార్టీని అధికారంలోకి తీసుకుని వచ్చే వరకు విశ్రమించలేదు. ఇది చంద్రబాబు పట్టుదలకు తార్కాణంగా చూడాలి. చంద్రబాబుతో పోలిస్తే వయసులో చిన్నవాడైనా కెసిఆర్ అంతగా ఏనాడూ నిలబడలేకపోయారు. ఇకపోతే ప్రాంతీయ పార్టీలు కేంద్రంలో ఏ పార్టీతో సంబంధాలు పెట్టుకున్నాయన్నది ప్రధానం కాదు. అవసరార్థం అది కామన్‌గా జరుగుతూనే ఉంటుంది. కాదనుకుంటే వదిలేస్తుంటారు. చంద్రబాబులాగా కరుణానిధి, మమతా బెనర్జీ, జయలలిత కూడా బీజేపీతో నూ కాంగ్రెస్ తోనూ సంబంధాలు ఏర్పర్చుకున్నవారే. అయినా వారు తమ అస్తిత్వాన్ని పణంగా పెట్టి రాజకీయం నెరప లేదు. వారు ప్రజల్లో ఉంటూనే రాజకీయం చేశారు. ఏది జరిగినా ఓటమిని అంత సులభంగా అంగీకరించే వారు కారు. పట్టుబట్టి మళ్లీ గెలవడానికి సర్వశక్తులు ఒడ్డేవారు. ఆ తెగువ కేసీఆర్‌లో కనిపించడం లేదు. ప్రజలకు అసవరమైతే వారే ఓటేస్తారని భావించే రకంగా కెసిఆర్ ఉంటున్నారు. అందుకే ఆయన పార్టీ అనేక ఒడిదుడుకులను ఎదుర్కొంటోంది. తెలంగాణ రాష్ట్ర సమితి ఏర్పడ్డ లక్ష్యాలకు, ఆశయాలకూ దూరం కావడంతో పాటు, కెసిఆర్ నేల విడిచి సాము చేయడం వల్ల పార్టీ ఈ దుస్థితిని ఎదుర్కొంటుందన్నది ముమ్మాటికి నిజం. కవితను బయటకు పంపడం ద్వారా ఓ రకంగా పార్టీకి మరిన్ని సంక్షోభాలు తెచ్చుకున్న ట్లుగానే గుర్తించాలి. అలాగే పార్టీ అవినీతి పాలన చేసిందన్న వాదనకు కవిత వ్యాఖ్యలు బలం చేకూర్చాయి. హరీష్ రావు, సంతోష్‌లపై అవినీతి మరకలు వేసినా అవి నేరుగా కెసిఆర్‌కే తాకాయని గుర్తించాలి. ప్రాంతీయ నాయకులకున్న స్థిరత్వం, లక్ష్యశుద్ధి, ప్రజాస్వామ్య స్ఫూర్తి కేసీఆర్ దగ్గర లేకపోవడం కూడా ఇందుకు కారణంగా చూడాలి. అధికారం వస్తే అనుభవించడ లేకుంటే వదిలేయడం అన్న తార్కిక ధోరణిలో కెసిఆర్ ఉండడం కూడా పార్టీ పతనానికి కారణంగా చూడాలి. తెలంగాణ ప్రజల్లో, ముఖ్యంగా సామాజికంగా బలహీనవర్గాల్లో ఆకాంక్షలు పెరిగిపోయిన క్రమంలో జయశంకర్, కోదండరాం వంటి అనేక మంది నేతలు నిర్మించిన ఉద్యమం ఆయన రాజకీయంగా బలపడేం దుకు తోడ్పడింది. కానీ దానిని ఆయన గుర్తించలేదు. జయశంకర్ సార్ ఎన్ని అవమానాలు ఎదురైనా ఓర్మితో భరించారు. ఇక కోదండరామ్‌తో పాటు అనేకమంది ఉద్యమకారులను కెసిఆర్ మెడపట్టి గెంటేశారు. అసోంలో అస్సాం గణపరిషత్ కూడా ఇలాగే పతనం అయ్యింది. ప్రాంతీయ పార్టీల్లో వారసులు ఉండడం, తండ్రి తరవాత వారు పెత్తనం చేయడం సహజం. మమతా బెనర్జీకి కూడా మేనల్లుడు వారసుడిలా వెన్నంటి ఉన్నారు. కాని ఆ పార్టీలేవీ వారసుల మూలంగా అంతర్గత సంక్షోభంలో చిక్కుకోలేదు. ములాయం, లాలూప్రసాద్, కరుణానిధి, శిబూ సోరెన్‌ల వారసులే ఆ తర్వాత ముఖ్యమంత్రులయ్యారు. పైగా వారి బంధువులు కూడా పార్టీల్లో, పదవుల్లో కీలక స్థానాలు పోషించారు. జయలలిత ఉన్నప్పుడు నెచ్చెలి శశికళ పెత్తనం చేశారు. కానీ పార్టీని దెబ్బతీయలేదు. కాంగ్రెస్‌లో కూడా రాహుల్, ప్రియాంక ఎంత సన్నిహితంగా, ఎవరి బాధ్యతలు వారు నెరవేరుస్తూ, అధికారం కోసం చెమటోడుస్తున్నారు. కానీ బీఆర్ఎస్ కుటుంబసభ్యుల వల్ల దెబ్బతింటున్నదని గట్టిగా చెప్పానికి కవిత సస్పెన్షన్ కారణంగా చూడాలి. కేసీఆర్ పార్టీని గాలికి వదిలేయడం, ప్రజల్లోకి రాకపోవడం, చుట్కోటరీల ప్రభావానికి లోను కావడం వల్ల కవితను దూరం చేసుకోవడంతో పాటు, ఇంటిగుట్టును రోడ్డున పడేసుకున్నారు. కెసిఆర్ అప్రమత్తంగా, జాగ్రత్తగా లేకపోవడం వల్ల, సరైన మార్గదర్శకత్వం అందించపోవడం వల్ల, ఎవరి పాత్ర ఏంటన్నది నిర్దేశించకపోవడం వల్ల ఇప్పుడు కోలుకోలేని దెబ్బతిన్నారనే చెప్పాలి. కెసిఆర్ విషయాన్ని గ్రహించరు...ఎవరైనా ఏమైనా చెబితే అర్థం చేసుకోరు. దేశ రాజకీయాల్లో చక్రం తిప్పగలనని ఆశించిన కెసిఆర్ అలా ప్రచారం చేసుకున్న తీరు కూడా ఆయనలోని నాయకత్వ లోపాన్ని ఎత్తి చూపింది. ఫాంహౌజ్‌లో ఉంటూ పూర్తిగా జాతీయ రాజకీయాలపై దృష్టి సారించడం సాధ్యం కాదని తెలుసుకోలేదు. ఇంటిని చక్కదిద్దుకోలేక ఇప్పుడు ప్రజల్లో అభాసు పాలయ్యారు. ఇంటిగుట్టును బయటపెట్టుకున్నారు. కాళేశ్వరం తదితర ప్రాజెక్టుల్లో అవినీతిపై విచారణ జరుగుతున్న వేళ దానిని ఎదుర్కోవడంలో పూర్తిగా విఫలం కావడం కూడా కెసిఆర్ నాయకత్వ లోపానికి నిదర్శనంగా చూడాలి. అలాగే తనచుట్టూ రాజకీయంగా ఆలోచనలు చేసి చెప్పే అనుభవజ్ఞులను దూరం చేసుకున్నారు. కేవలం అధికారం, డబ్బు సంపాదన మత్తులో తెలంగాణను ఆగం చేసిన పార్టీగా బిఆర్ఎస్ మిగిలిపోయింది. త్వరలో అంతర్ధానం అయినా ఆశ్చర్యం లేదు.

# సొంతింటితోనే పేదల ఆత్మగౌరవం

## రాబోయే రెండేండ్లలో నాలుగున్నర లక్షల ఇండ్లు

### హర్షం వ్యక్తం చేసిన తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు




**రాబోయే రెండేండ్లలో నాలుగున్నర లక్షల ఇండ్లు**
**-నియోజకవర్గానికో ఏటీసీ కేంద్రం.. ఉపాధికనుగుణంగా నైపుణ్యాల పెంపు**
**-విద్యతోనే పేదల జీవితాల్లో వెలుగులు : ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభ సభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి**
**-భద్రాద్రి జిల్లా చంద్రుగొండ మండలం బెండలపాడులో ఇండ్ల గృహ ప్రవేశం**
**-పొంగులేటికి సీఎం ప్రశంసల జల్లు**

-ప్రజా స్వేచ్ఛ ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

సొంతింటితోనే పేదలకు ఆత్మగౌరవం దక్కుతుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. పేదల ఆత్మగౌరవం నిలిపేలా ఇందిరాగాంధీ తీసుకొచ్చిన 'రోటీ కపడా ఔర్ మకాన్' నినాదం సాకారం దిశగా కాంగ్రెస్ పాలన సాగుతోందన్నారు. ఇప్పుడు నిర్మిస్తున్న ఇండ్లే కాక రాబోయే రెండేండ్లలో నాలుగున్నర లక్షల ఇండ్లు నిర్మిస్తామని హామీ ఇచ్చారు. విద్యతోనే పేదల జీవితాల్లో వెలుగులు నిండుతాయని, ఉపాధి అవకాశాలు మెరుగుపరిచేందుకు నియోజకవర్గానికో అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ (ఏటీసీ)ను ఏర్పాటు చేస్తున్నట్టు చెప్పారు. నియోజకవర్గాల వారీగా సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యేలు, ఎంపీలతో మంత్రులు సమావేశాలు ఏర్పాటు చేస్తారని హామీ ఇచ్చారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గం దామరచర్లలో ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవం సందర్భంగా బుధవారం ఏర్పాటు చేసిన సభలో సీఎం ప్రసంగించారు. కమ్యూనిస్టులు సైతం ప్రభుత్వానికి అండగా నిలబడ్డారన్నారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి 25 లక్షల ఇండ్లను కట్టించిన విషయాన్ని గుర్తు చేశారు. హనుమాన్ గుడిలేని గ్రామాలు, తండాలు ఉండొచ్చు కానీ ఇందిరమ్మ ఇండ్లు లేని ఊరు ఉండొద్దని నిర్ణయించుకున్నామన్నారు. నాడు పోడు పట్టాలు, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్‌కార్డులు, ఫీజురీయింబర్స్‌మెంట్, ఆరోగ్యశ్రీ, రైతులకు ఉచిత కరెంట్.. రాజశేఖర్‌రెడ్డి ఇచ్చారని తెలిపారు. కేసీఆర్ పదేండ్ల పాలనాకాలంలో కొత్త రేషన్‌కార్డు ఎట్లుంటదో తెలియదని, కోడలు ఇంటికొస్తే.. ఆడపిల్లను ఓ ఇంటికిస్తే కార్డుల్లో పేరు ఎక్కలేదని అన్నారు. పదేండ్లు కార్డుల కోసం కండ్లు కాయలు కాచేలా చూశారని తెలిపారు. రాబోయే పదేండ్లు ఇందిరమ్మ రాజ్యమే ఉండాలని, పేదలందరికీ ఇండ్లు కట్టించాలని ఆకాంక్షించారు. అందుకు అధికారులు సహకరించాలని కోరారు. భూములు అందుబాటులో లేనందున పేదల పిల్లలను ప్రయోజకులను చేసేందుకు రూ.45వేల కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను స్థాపిస్తున్నామని తెలిపారు. "పేదలూ చదువుకోండి.. చదువుకేమి కావాలో అడగండీ" అని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటిని ప్రశంసలతో ముంచెత్తారు. ఖమ్మం జిల్లా సమయస్ఫూర్తి ఉన్న జిల్లా అని, అందుకే కీలక శాఖలన్నీ ఈ జిల్లాకే ఇచ్చానని తెలిపారు. అంతకుముందు ఇండ్ల గృహప్రవేశాల అనంతరం లబ్దిదారులతో ముచ్చటించారు.



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

# మధుమేహంతో గుండె ఆకృతిలో మార్పు

**-గుండె పోటు ముప్పు పెరుగుతుంది**
**-సిడ్నీ విశ్వవిద్యాలయ పరిశోధకుల వెల్లడి**

సిడ్నీ-ప్రజా స్వేచ్ఛ

టైప్ 2 మధుమేహం వల్ల గుండె నిర్మాణం మారుతుందని సిడ్నీ విశ్వవిద్యాలయం నిర్వహించిన అధ్యయనం వెల్లడించింది. మధుమేహ రోగులకు గుండె విఫలమయ్యే ముప్పు ఎక్కువగా ఉంటుందని తెలిపింది. సిడ్నీలో గుండె మార్పిడి శస్త్ర చికిత్స చేయించుకున్న రోగుల నుంచి సేకరించిన గుండె కణజాలాన్ని ఈ పరిశోధకులు విశ్లేషించారు. గుండె కణాల్లో ప్రొటీన్లు, జన్యువులు వంటి అణువుల స్థాయిలో మార్పులు రావడానికిబీ కండరాల నిర్మాణంలో మార్పులకు మధుమేహం కారణమవుతుందని గుర్తించారు. గుండె విఫలమవడానికి అత్యంత సాధారణ కారణమైన ఇషెమిక్ కార్డియోమయోపతీతో బాధపడే రోగుల్లో ఈ పరిస్థితి కనిపిస్తుందని గుర్తించారు. డాక్టర్ బెంజమిన్ హంటర్ నేతృత్వంలో జరిగిన ఈ పరిశోధన పత్రాన్ని 'ఈఎంబీఓ మాలెక్యులార్ మెడిసిన్'లో ప్రచురించారు. హంటర్ మాట్లాడుతూ, గుండె జబ్బు, టైప్ 2 మధుమేహం మధ్య సంబంధం ఉన్నట్లు తాము చాలా కాలం నుంచి గమనిస్తున్నామన్నారు. మధుమేహం, ఇషెమిక్ హార్ట్ డిసీజ్‌లపై ఉమ్మడిగా జరిగిన మొదటి పరిశోధన ఇదేనని తెలిపారు. ఈ రెండు అనారోగ్యాలు ఉన్న వారిలో ప్రత్యేకమైన మాలెక్యులార్ ప్రొఫైల్‌ను గుర్తించినట్లు చెప్పారు. మధుమేహం వల్ల గుండె శక్తిని ఉత్పత్తి చేసే పద్ధతి ఎలా మారుతుందో, ఒత్తిడిలో గుండె నిర్మాణం ఎలా ఉంటుందో, రక్తాన్ని బయటకు పంపించడానికి గుండె ఏ విధంగా సంకోచిస్తుందో తమ అధ్యయనంలో వెల్లడైందని చెప్పారు.



## వికలాంగుల సమావేశాన్ని విజయవంతం చేయాలి

**ఎమ్మార్పీఎస్ మహేశ్వరం మండలం ఇంచార్జ్ బక్కని రవి మాదిగ.**



మహేశ్వరం, ప్రజాస్వేచ్ఛ

ఈనెల 8న జరిగే వికలాంగుల సమావేశాన్ని విజయవంతం చేయాలని మహేశ్వరం మండల ఎమ్మార్పీఎస్ ఇంచార్జ్ బక్కని రవి మాదిగ అన్నారు.బుధవారం మహేశ్వరం మండలం గంగారం గ్రామంలో ఎమ్మార్పీఎస్ మహేశ్వరం మండల అధ్యక్షులు ఎర్ర గణేష్ మాదిగ ఆధ్వర్యంలో వృద్ధులు, వితంతువులు, వికలాంగుల సమావేశం నిర్వహించడం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ మహేశ్వరం మండల ఇన్చార్జి బక్కని రవి మాదిగ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ.. సెప్టెంబర్ 8 తేదీ కందుకూరు మండలానికి పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ రావడం జరుగుతుందని వికలాంగుల పెన్షన్ 4000 నుండి 6000 వరకు పెంచాలని డిమాండ్ చేశారు. వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళల, గీత కార్మికులు,బీడీ కార్మికులు,చేనేత పెన్షన్లన్నీ 2000 రూపాయల నుండి 4000 రూపాయలు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు రాయికుంట గణేష్ మాదిగ, ఉపాధ్యక్షులు ఆదిరాల భారత్ మాదిగ, యాదమ్మ, వెంకటమ్మ, నరసమ్మ, సుశీల, పద్మ, తదితరులు పాల్గొన్నారు.

## మైత్రిమ్ -జాగృతి డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో ఫ్రెషర్స్ డే







భువనగిరి,ప్రజాస్వేచ్ఛ

స్థానిక జాగృతి డిగ్రీ అండ్ పీజీ కళాశాల, భువనగిరి విద్యార్థులు, ఫ్రెషర్స్ డే ను ఘనంగా అంగరంగ వైభవంగా నిర్వహించారు. మైత్రిమ్ పేరుతో నిర్వహించిన ఫ్రెషర్స్ డే లో విద్యార్థులు,సాంప్ర దాయ అలంకరణలతో కనువిందు చేసారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్య క్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సింగన బోయిన మల్లేశం కళాశాల అకాడమిక్ డైరెక్టర్ డా.బొజ్జా సూర్య నారాయణ రెడ్డి వైస్ ప్రిన్సిపాల్ ఏ. మణిపాల్ రెడ్డి అకాడమిక్ కోఆర్డినేటర్ సిహెచ్ నవీన్ మరియు ఇతర అధ్యాపక బృందం పాల్గొన్నారు. ప్రిన్సిపాల్ సింగన బోయిన మల్లేశం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు,తమ తమ లక్ష్యాలను ఉన్నంతంగా నిర్దేశించుకుని వాటి సాధనలో ఎప్పుడు కృషి చేయాలని కోరారు.డా.బొజ్జా సూర్య నారాయణ,రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు మంచి క్రమశిక్షణ తో వినయ విధేయతలతో జాగృతి కళాశాల స్థాయి ని పెంచాలని ఆశించారు.ప్రథమ సంవ త్సరంలో ,చేరిన విద్యార్థులకు,శుభాకాంక్షలు తెలియచేసారు.తృతీయ మరియు ద్వితీయ సంవత్సరం విద్యార్థులు ప్రథమ సంవత్సర విద్యార్థులకు ఘనంగా స్వాగతోత్సవ వేడుక నిర్వహించారు.వివిధ నిత్య రీతులను స్టాండ్ అప్ షో మరియు లఘునాటికలను ప్రదర్శించారు.ముఖ్యంగా విద్యార్థులు ప్రదర్శించిన నృత్య కళలు చూపర్లను ఎంతగానో ఆకట్టుకున్నాయి.

## దేవరకొండలో యూరియా కోసం రైతులు అగచాట్లు



దేవరకొండ ,ప్రజాస్వేచ్ఛ

దేవరకొండ పట్టణంలో రైతులు యూరియా కోసం బుధవారము పిఎసిఎస్ వ్యవసాయ సొసైటీల వద్ద రైతులు పెద్ద ఎత్తున యూరియా కోసం తరలివచ్చారు. యూరియా కోసం రైతులు వ్యవసాయ కార్యాల చుట్టూ తిరుగుతూ ఇబ్బందులు పడుతున్నామని రైతులు అంటున్నారు. యూరియా ఎప్పుడు వస్తుందో తెలియదు ఎప్పుడు ఇస్తున్నారో తెలియక చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయ ఏవో ను విలేఖరి అడగగా బుధవారం సాయంత్రం వరకు వస్తుందని ప్రతి రైతుకు రెండు బస్తాల చొప్పున 22 2 మందికి ఒక లోడు అవసరమవుతుందని ఏవో అన్నారు. వర్షము బాగా పడడం వల్ల ఒకేసారి రైతులకు యూరియా అవసరం అయిందని అందుకోసం రైతులు ఒకేసారి రావడంతో సరపర లేక ఇబ్బంది పడుతున్నారని, రెండు మూడు రోజుల్లో రైతులందరికీ యూరియా సరఫరా చేస్తామని దేవరకొండ ఏవో రవికుమార్ అన్నారు. దేవరకొండ టౌన్ సిఐ వెంకట్ రెడ్డి తన సిబ్బందితో రైతులకు ఇబ్బంది కలవకుండా యూరియా కోసం వచ్చిన రైతులు తన స్లిప్పులు తీసుకొని రేపు రావాలని సూచించారు.

# పాలమూరు జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా







**-ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

మహబూబ్నగర్ ,ప్రజాస్వేచ్ఛ

దేవరకద్ర నియోజకవర్గం : మూసాపేట్ మండలం వేముల గ్రామ సమీపంలో SGD ఫార్మా రెండో యూనిట్ ప్రారంభోత్సవంలో ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి , జిల్లా మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి మరియు జిల్లా ఎమ్మెల్యేలతో కలిసి పాల్గొన్న దేవరకద్ర ఎమ్మెల్యే . మధుసూదన్ రెడ్డి (GMR) అనంతరం నిర్వహించిన సభలో ఎమ్మెల్యే జిఎంఆర్ గారు మాట్లాడుతూ... దేవరకద్ర నియోజకవర్గానికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్, అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్, కురుమూర్తి దేవస్థానం వద్ద ఘాట్ రోడ్ తో కూడిన ఎలివేటేడ్ కారిడార్, దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలో డిగ్రీ కాలేజ్, చిన్నచింతకుంట మండలంలో జూనియర్ కాలేజ్, దేవరకద్ర పట్టణంలో వంద పడకల ఆసుపత్రి, కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో 30 పడకల ఆసుపత్రి తో పాటు దేవరకద్ర నియోజకవర్గం అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు కేటాయించినందుకు గాను ముఖ్యమంత్రి కి దేవరకద్ర నియోజకవర్గ ప్రజల తరఫున ధన్యవాదాలు తెలియజేశారు.అదేవిధంగా కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో డిగ్రీ కళాశాల, నియోజకవర్గంలో nh-44 విస్తరించి ఉన్నందున ఇక్కడ యువతకు ఉద్యోగాలు కల్పించేందుకు డ్రై పోర్ట్, ఇండస్ట్రియల్ కారిడార్, డిఫెన్స్ కారిడార్, స్కిల్ డెవలప్మెంట్ సెంటర్, నూతనంగా ఏర్పడ్డ దేవరకద్ర మున్సిపాలిటీకి 30 కోట్ల నిధులు మంజూరు చేయాలని, డిగ్రీ మరియు జూనియర్ కాలేజీలకు నూతన భవనాలను మంజూరు చేయాలని, జానంపేట వద్ద ట్రామ కేర్ సెంటర్ ను మంజూరు చేయాలని కోరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారి ప్రతిపాదనల పట్ల సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి ,తదనంతరం ముఖ్యమంత్రి శ్రీ. రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ఒకప్పుడు పాలమూరు వలసల జిల్లాగా ఉండేదని, ఎక్కడ తట్ట పని, పార పని ఉన్నా పాలమూరు జిల్లా వారే ఉండేవారని, అందుకు ప్రధాన కారణం మనం చదువులో వెనకబడి ఉండటమే అని పేర్కొన్నారు. స్వరాష్ట్రం వస్తే.. అభివృద్ధి జరుగుతుందని భావించామని... కానీ తెలంగాణ వచ్చాక కూడా అభివృద్ధి జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. చదువుకుంటేనే తలరాత మారుతుందని, మీరు చదువుకోవాలంటే కావలసిన వసతుల కల్పన బాధ్యత తాను తీసుకుంటానని భరోసా ఇచ్చారు. గ్రీన్ ఛానల్ ద్వారా జిల్లా ప్రాజెక్టులకు పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేస్తున్నామని తెలిపారు.కుర్చీలో కూర్చున్న ప్రతి నాయకుడు.. ఆయనను నమ్ముకున్న ప్రజలకు మొదటి ముద్దను పెట్టాలని అనుకుంటారని, తనకు ఏ అవకాశం వచ్చినా.. మొదటి ముద్ద పాలమూరు జిల్లా ప్రజలకు పెడతా అని తేపియజేశారు. ఒకప్పుడు రాష్ట్రంలో ఏ పార్టీ ఉండకూడదని చూసిన వారు.. ఇపుడు వాళ్లకు వాళ్లే కడుపులో కత్తులు పెట్టుకుని.. కౌగిలించుకుంటున్నారని కీలక వ్యాఖ్యలు చేశారు. తాను హరీష్ రావు, సంతోష్ రావు వెనకాల ఉన్నానని ఒకరు, కవిత వెంట ఉన్నానని మరొకరు అంటున్నారని.. ఎవరి వెనకాల తాను ఎందుకు ఉంటా.. అని ప్రశ్నించారు. తాను ప్రజల అభివృద్ధి కోసం ముందు ఉంటానని పేర్కొన్నారు.

# అవినీతి పంపకాల్లో తేడా వల్లే తగాదాలు..





తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

**-ఆనాడు ఎంతోమందిని జైల్లో పెట్టించారు**
**-ఇప్పుడు వాళ్లకు వాళ్లే తన్నుకు చస్తున్నారు !**
**-జనం వాళ్లను ఎప్పుడో బండకేసి కొట్టారు**
**-మీ పంచాయితీల్లోకి మమ్మల్ని లాగొద్దు**
**-బీఆర్ఎస్, కవిత వ్యాఖ్యలపై సీఎం రేవంత్‌రెడ్డి కౌంటర్**
**-భద్రాద్రి-కొత్తగూడెం, మహబూబ్‌నగర్ జిల్లాల్లో సీఎం పర్యటన**

మహబూబ్‌నగర్,ప్రజాస్వేచ్ఛ

"కాంగ్రెస్ పార్టీని బతకనివ్వబోమన్నారు.. శాసనసభ్యుల మీద అక్రమ కేసులు పెట్టి జైల్లో పెట్టారు.. ఇవాళ వాళ్లే తన్నుకుని చస్తున్నారు.. ఒకరినొకరు కడుపులో కత్తులు పెట్టుకుని కౌగిలించుకుంటున్నారు. వాళ్లను వాళ్లే పొడుచుకునే పరిస్థితి వచ్చింది. అవినీతి సొమ్ము పంపకాల్లో తేడా వచ్చి కుటుంబంలో తగాదాలు పెట్టుకుంటున్నారు. పాపం ఊరికే పోదు. ఒకరి వెనుక ఒకరు ఉన్నారని కొందరు మాట్లాడుతున్నారు. అంత చెత్తగాళ్ల వెనుక నేనెందుకు ఉంటాను. నేను నాయకుడిని. ఉంటే ముందుంటా. నా వాళ్లకు తోడుగా ఉంటా. వాళ్ల కుటుంబంలో వాళ్లు వాళ్లు కత్తులతో పొడుచుకుని హరీశ్, సంతోష్ వెనుక రేవంత్‌రెడ్డి ఉన్నారని ఒకరంటే.. లేదు లేదు కవిత వెనుకాల రేవంత్‌రెడ్డి ఉన్నారని ఇంకొకరంటున్నారు. మీరంతా దిక్కుమాలిన వారనే తెలంగాణ ప్రజలు బండకేసి కొట్టారు.. అన్నం తినేవారు ఎవరైనా మీ వెనుక ఉంటారా? దయచేసి మీ కుటుంబ పంచాయితీ, మీ కుల పంచాయితీలోకి మమ్మల్ని లాగకండి" అని ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి అన్నారు.బుధవారం కొత్తగూడెం భద్రాద్రి జిల్లా చంద్రుగొండ మండలం బెండలపాడులో ప్రభుత్వం తరపున నిర్వహించిన ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడారు. "110 నెలలు అధికారంలో ఉండి నెలకు రూ.వెయ్యి కోట్ల చొప్పున రూ.లక్ష కోట్లు సంపాదించినాయన పిల్లలు నేడు కత్తులతో పొడుచుకుంటున్నారు' అని సీఎం ఎద్దేవా చేశారు. పంపకాల్లో తేడా వచ్చి ఇంటిల్లిపాది తలా ఓ దిక్కు దయ్యాలై ఎవడికి వాడు బల్లేలు తీసుకుని వీపున పొడుచుకునే పరిస్థితి వచ్చిందన్నారు. "లక్ష కోట్ల ఆస్తులిచ్చిండు. ఫాంహౌస్‌లు ఇచ్చిండు. టీవీలు, పేపర్లు ఇచ్చిండు. కానీ ప్రశాంతత ఇవ్వగలిగిండా?" అని ప్రశ్నించారు. దోపిడీ సొమ్ము కుటుంబంలో చిచ్చు పెట్టిందన్నారు. వాళ్లు వాళ్లు పొడుచుకునేది వదిలిపెట్టి.. తీసుకొచ్చి మనకు పూస్తున్నారని చెప్పారు. వారి పంచాయతీపై తమకెలాంటి ఆసక్తీ లేదన్నారు. 2023 డిసెంబర్‌లోనే బీఆర్ఎస్ అనే కాలనాగును జనం కట్టెలతో కొట్టి చంపారనీ, ఇప్పుడు వారిని చంపాల్సిన అవసరం తనకేమీ లేదన్నారు. ప్రకృతి అనేది ప్రతి నేరస్థుడ్నీ శిక్షిస్తుందన్నారు.

### రైతులను ఒప్పించి ప్రాజెక్టులు పూర్తి చేస్తాం : సీఎం రేవంత్

జాతీయ రహదారి, రైల్వే, విమానయానంతోపాటు మానవ వనరులు ఉన్న పాలమూరును పారిశ్రామిక కారిడార్‌గా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి చెప్పారు. మహబూబ్‌నగర్ జిల్లా మూసాపేట మండలం వేముల గ్రామంలో బుధవారం కార్నింగ్ టెక్నాలజీస్ ప్రయివేట్ లిమిటెడ్ కంపెనీ కొత్త యూనిట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం మాట్లాడుతూ.. ఎవరు కాదన్నా మొదటి ముద్ద పాలమూరుకే అందుతుందని చెప్పారు. ప్రజలు సహకరిస్తే.. రాబోయే రోజుల్లో మహబూబ్‌నగర్ జిల్లా నూతన పరిశ్రమలకు వేదిక కాబోతుందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో మొదలు పెట్టిన పాలమూరు-రంగారెడ్డి, జూరాల, నెట్టెంపాడు వంటి ప్రాజెక్టులు ఏవీ సంపూర్ణంగా పూర్తి కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. నాడు సోనియాగాంధీ పాలమూరు యూనివర్సిటీని మంజూరు చేసినా, అది పీజీ కాలేజీగానే మిగిలిపోయిదన్నారు.

విద్య ఒక్కటే మన తలరాతలు మారుస్తుందన్న విషయం గుర్తుంచుకోవాలన్నారు. పాలమూరు ప్రాజెక్టులకు గ్రీన్ ఛానల్ ద్వారా నిధులు అందించి పూర్తి చేస్తామన్నారు. భూసేకరణ విషయంలో రైతులతో మాట్లాడి ఒప్పించి మంచి పరిహారం అందించాలని అధికారులకు సూచిస్తున్నామన్నారు. "కుర్చీలో కూర్చుంది మీ పాలమూరు బిడ్డ.. ఏదైనా మొదటి ముద్ద మీకే పెడతాను.. ఇది నా బాధ్యత, నైతిక ధర్మం.. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి.. రాజకీయ కారణాలతో అభివృద్ధిని అడ్డుకుంటే మనకు మనమే మరణ శాసనం రాసుకున్నవాళ్లం అవుతాం" అని సీఎం అన్నారు

# గ్రామాలలో ఉన్న సమస్యలను పరిక్షించడమే నా ముందున్న లక్ష్యం

**-ఎమ్మెల్యే బాలు నాయక్**

దేవరకొండ/ ప్రజాస్వేచ్ఛ



నేరడి గోమ్ము మండల కేంద్రంలో జనహిత ఎమ్మెల్యే మార్నింగ్ వాక్ విత్ పీపుల్ కార్యక్రమంలో భాగంగా బుధవారము అధికారులతో కలిసి ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ గ్రామంలో ప్రజలతో నేరుగా ముఖాముఖి కలుస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకుంటున్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అర్హులైన పేదలకు అందించడం ప్రజాక్షేత్రంలోకి అధికారులను తీసుకెళ్లడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని ఎమ్మెల్యే అన్నారు. గ్రామంలో వాడవాడన తిరుగుతున్న నాకు ప్రజలు స్వయంగా వచ్చి తమ సమస్యలను చెప్పుకోవడం వల్ల వారి సమస్యలను తీర్చడం చాలా సులభమని అధికారులతో కలిసి జనహిత ఎమ్మెల్యే మార్నింగ్ వాక్ విత్ పీపుల్ కార్యక్రమము ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే అన్నారు. ఇది ప్రజల వద్దకు పాలన ప్రభుత్వం కాబట్టి నేరుగా నేనే ప్రజల వద్దకు వెళ్లి వాళ్ల సమస్యలు తెలుసుకుని అక్కడికక్కడే అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తున్నానని ఎమ్మెల్యే బాలు నాయక్ అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను సంక్షేమ పథకాలను ఒక్కొక్కటిగా అమలు చేసుకుంటూ వెళ్తున్నామని, రైతులకు రైతు రుణమాఫీ రైతు భరోసా రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు సన్న బియ్యం వంటి అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తున్నామని, ప్రజల నుండి కూడా మాకు మంచి స్పందన వస్తుందని ఎమ్మెల్యే అన్నారు. ఈ రోజుల్లో చదువు కూడా ఎంతో ముఖ్యమని సమానత్వం సమాజం కోసం ప్రపంచ పోటీలో నిలబడటానికి మనకు తోడుగా నిలిచేది విద్య మాత్రమేనని ఎమ్మెల్యే అన్నారు. ప్రతిక్షణం ప్రజల కోసం ప్రతి అడుగు నియోజకవర్గ అభివృద్ధి కొరకు పాటుపడతానని, పల్లె సీమల అభివృద్ధి కోసం ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే బాలునాయక్ అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ జమున మాధవరెడ్డి ఎంపీడీవో నీలిమ ముక్క మల్ల వెంకటయ్య గౌడ్ కొ ర్ర రామ్ సింగ నాయక్ ప్రజా ప్రతినిధులు వివిధ సంఘాల నాయకులు మండల ముఖ్య నాయకులు మాజీ జడ్పిటిసిలు మాజీ ఎంపీపీలు మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు యూత్ కాంగ్రెస్ నాయకులు గ్రామ ప్రజలు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వినాయక మండపల వద్ద పూజలు దీపారాధన..







మందమర్రి ప్రజాస్వేచ్ఛ

గణేష్ నవరాత్రుల్లో భాగంగా మండల,పట్టణ వ్యాప్తంగా బుధవారం ప్రత్యేక పూజలు హెూమం దీపారాధన కార్యక్రమాలు నిర్వహించారు. పట్టణంలోని రెండవ జూన్ లోని శ్రీ శ్రీ వరసిద్ధి వినాయక మండపం వద్ద మహిళలు అత్యంత భక్తి శ్రద్ధలతో 101 దీపాలను విఘ్నేశ్వరుని ముందు అలంకరించారు. ఈ సందర్భంగా మహిళలు ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించి విఘ్నేశ్వరునికి నైవేద్యాలు సమర్పించారు. అనంతరం సాయంత్రం దీపారాధన చేశారు. విఘ్నేశ్వరునికి పూజా నిర్వహించడం వల్ల సకల సంతోషాలు అష్టైశ్వర్యాలు కలుగుతాయని మహిళలు పేర్కొన్నారు.అత్యంత భక్తి శ్రద్ధలతో ఈ దీపారాధన కార్యక్రమాన్ని మహిళలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జయ,సరోజ,లయ,దేవి, వనిత,తదితరులు పాల్గొన్నారు.అదేవిధంగా విద్యానగర్లోని జగదీశ్వర్ ఇంటి సమీపంలోని వినాయక మండపం వద్ద బుధవారం విఘ్నేశ్వరునికి 139 రకాల నైవేద్యాలను భక్తులు సమర్పించారు.ఈ సందర్భంగా జగదీశ్వర్ మాట్లాడుతూ..ప్రతి ఏటా వినాయకుని ప్రతిష్ట పూజించడం 34 సంవత్సరాలుగా వినాయకుని ప్రతిష్టించి ప్రతి ఏటా పూజ నిర్వహిస్తున్నామని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మహిళా భక్తులు ఆలయ కమిటీ సభ్యులు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ అమరవాది రవీంద్ర మోహన్ కు పితృవియోగం

హైదరాబాద్, ప్రజాస్వేచ్ఛ






స్వస్తి శ్రీ విశ్వావసు నామ సంవత్సర భాద్రపద శుద్ధ తదియ సోమవారం రాత్రి రెండు గంటలకు డాక్టర్ అమరవాది రవీంద్ర మోహన్ తండ్రిగారైన బ్రహ్మశ్రీ అమరవాది చంద్రమౌళి విశ్రాంత ఉపాధ్యాయులు ఈ భూమి నుండి దివి లోని అనంత లోకాలకు పయనమయ్యారు. వారి పవిత్ర ఆత్మ కు శాంతి చేకూరి స్వర్గం చేరుకోవాలని మనస్ఫూర్తిగా భగవంతుడిని వేడుకొనుచూ అమరవాది కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ రాష్ట్రం నలుమూలల నుండి సూర్యాపేట జిల్లా నూతనకల్ మండలం తాళ్ల సింగారం గ్రామం వైపు కదిలారు వారి అంత్యక్రియలలో పాల్గొన్న ప్రతి ఒక్కరు వారు సమాజానికి చేసిన సేవలను గురించి కొన్ని ఆడుతూ వారి కుటుంబ సభ్యులను అదే దారిలో నడిపిస్తూ సమాజానికి సేవలందిస్తున్న వారి గురించి మాట్లాడుకుంటూ అశ్రునయానాలతో వారి పార్థివ దేహానికి నివాళులర్పించిన అశేష జనం అశ్రునయనాలతో వెనుతిరిగారు. ఈ సందర్భంగా అంత్యక్రియలలో పాల్గొనలేక పోయినటువంటి సుదూర ప్రాంతాల వారు వారు సైతం వారి కుటుంబ సభ్యులకి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నారు. కీర్తిశేషులు అమరవాది చంద్రమౌళి కి ధర్మపత్ని సోమమ్మ, కుమారులు డాక్టర్ అమరవాది రవీంద్ర మోహన్, కోడళ్ళు డాక్టర్ ఝాన్సీ, అమరవాది సుధాకర్, అమరవాది మనోహర్, అమరవాది ఉమాదేవి కూతురు, అల్లుడు ఉరిమిళ్ళ గోపీనాథ్, అనురాధ, మనుమలు, మనమరాళ్ళు, డాక్టర్ అమరవాది శ్రీకర్, డాక్టర్ అమరవాది ప్రదీప్, అమరవాది అద్విత్ చంద్ర, అమరవాది అనన్య, నవీన, శరత్, భావన, రంజిత్ తదితరులు ఉన్నారు.

# బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వాల్ పోస్టర్ల ఆవిష్కరణ..




ఆర్మూర్,ప్రజాస్వేచ్ఛ


బార్ కౌన్సిల్ ఆఫ్ తెలంగాణ జేఏసీ పిలుపుమేరకు బుధవారం బార్ అసోసియేషన్ ఆర్మూర్ ఆధ్వర్యంలో గోడ ప్రతులను (వాల్ పోస్టర్స్) ఆర్మూర్ బార్ అసోసియేషన్ హాల్ నందు విడుదల చేయడమైనది.

ఈ సందర్భంగా సీనియర్ న్యాయవాది లోకా భూపతి రెడ్డి,బార్ అసోసియేషన్ ఆర్మూర్ అధ్యక్షులు జక్కుల శ్రీధర్,ప్రధాన కార్యదర్శి జెస్సు అనిల్ కుమార్ లు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో న్యాయవాదులపై దాడులే కాకుండా హత్యలు కూడా జరుగుతున్నాయని వీటి విషయంలో రాష్ట్ర ప్రభుత్వం స్పందించి న్యాయవాదులకు అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ ను తీసుకురావాల్సిన అవసరం ఉందని అన్నారు.అదేవిధంగా బార్ కౌన్సిల్ ఆఫ్ తెలంగాణ ఎన్నికలు సైతం నిర్వహించకపోవడం సరైనది కాదని వెంటనే బార్ కౌన్సిల్ ఆఫ్ తెలంగాణ ఎన్నికలను నిర్వహించవలసిన అవసరం ఉందని అన్నారు.ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం వల్ల న్యాయవాదులకు న్యాయం జరగడానికై జాయింట్ యాక్షన్ కమిటీ (జే ఏ సి) ఏర్పాటు చేస్తున్నామని అన్నారు.ఈ యొక్క న్యాయవాద వృత్తికి భంగం కలగకుండా, ఇబ్బందులు కలగకుండా ఏ విధంగానైతే వైద్యులకు డాక్టర్స్ ప్రొడక్షన్ యాక్ట్ తెచ్చారో అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం న్యావాదులకు న్యాయవాదుల రక్షణ చట్టం తో పాటు అన్ని రకాల రక్షణ సహాయ చర్యలను తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు పాల్గొని వాల్ పోస్టర్లను ఆవిష్కరించడమైనది.

# "స్థానిక ఎన్నికలకు ఓటర్ల జాబితా సిద్ధం"

**-ఎంపీ డీవో సురేందర్**



(తిమ్మాపూర్ ప్రజాస్వేచ్ఛ

తిమ్మాపూర్ మండల కేంద్రంలోని గ్రామ వంచాయంతీలలో,స్థానిక ఎన్నికలకు సంబంధించి ఓటర్ల తుది జాబితా అన్ని వార్డుల వారిగా,ఓటర్ జాబితాలో సవరణలు అన్ని పూర్తిచేశామని ఎంపీ డీవో తెలియజేశారు.ఎంపీ డీవో సురేందర్ గారు మాట్లాడుతూ స్థానిక పంచాయతీ ఎన్నికలు సమీపిస్తున్న దృష్ట్యా ఓటర్ల తుది జాబితా మొత్తం సిద్ధం చేశామని తెలిపారు. తిమ్మాపూర్ మండలంలో 23 గ్రామపంచాయతీలు,212 వార్డుల వారిగా ఓటర్ జాబితాలో సవరణలు,ఓటర్ల తుది జాబితా మొత్తం పూర్తి చేశామని తెలిపారు. తిమ్మాపూర్ మండలంలో మొత్తం ఓటర్ల సంఖ్య-38,414 మంది ఉన్నారని తెలిపారు.ఇందులో పురుషులు-18,600, మహిళలు-19,814 మంది ఓటర్లు ఉన్నారని ఇతరులు ఓటర్లు ఎవరులేరని తెలియజేశారు.మొదటగా ఎంపీ టీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు ఉంటాయని,ఆ తర్వాత సర్పంచ్ ఎన్నికలు ఉంటాయని,ప్రజలు, ప్రజా ప్రతినిధులు,ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో,ఎటువంటి ఆటంకాలు లేకుండా సజావుగా ఎన్నికలు జరుపుకోవాలని ఎంపీ డీవో సురేందర్ గారు ప్రకటనలో తెలియజేశారు.


# చట్టాలు చేసేది గవర్నర్లు కాదు


చట్టాలు చేయడం అసెంబ్లీల పరిధిలోకి మాత్రమే వస్తుందని, ఆ ప్రక్రియలో గవర్నర్లకు ఎటువంటి పాత్ర ఉండదని రాష్ట్ర ప్రభుత్వాలు బుధవారం సుప్రీంకోర్టులో వాదించాయి. రాష్ట్ర అసెంబ్లీలు ఆమోదించిన బిల్లులకు సమ్మతి తెలియచేసేందుకు గవర్నర్లు, రాష్ట్రపతికి గడువు విధించడంపై వివిధ రాష్ట్రాలు దాఖలు చేసిన పిటిషన్లపై భారత ప్రధాన న్యాయమూర్తి(సీజేఐ) గవాయ్ నేతృత్వంలోని ఐదుగురు న్యాయమూర్తుల ధర్మాసనం బుధవారం ఏడవ రోజు విచారణ కొనసాగించింది.

**అది రాష్ట్ర అసెంబ్లీల పరిధిలోనిది**

**సుప్రీంకోర్టులో రాష్ట్రాల వాదన**

న్యూఢిల్లీ, ప్రజాస్వేచ్ఛ





తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

చట్టాలు చేయడం అసెంబ్లీల పరిధిలోకి మాత్రమే వస్తుందని, ఆ ప్రక్రియలో గవర్నర్లకు ఎటువంటి పాత్ర ఉండదని రాష్ట్ర ప్రభుత్వాలు బుధవారం సుప్రీంకోర్టులో వాదించాయి. రాష్ట్ర అసెంబ్లీలు ఆమోదించిన బిల్లులకు సమ్మతి తెలియచేసేందుకు గవర్నర్లు, రాష్ట్రపతికి గడువు విధించడంపై వివిధ రాష్ట్రాలు దాఖలు చేసిన పిటిషన్లపై భారత ప్రధాన న్యాయమూర్తి(సీజేఐ) గవాయ్ నేతృత్వంలోని ఐదుగురు న్యాయమూర్తుల ధర్మాసనం బుధవారం ఏడవ రోజు విచారణ కొనసాగించింది. ధర్మాసనం పశ్చిమ బెంగాల్, తెలంగాణ, హిమాచల్ ప్రదేశ్ ప్రభుత్వాల వాదనలు ఆలకించింది.బిల్లులను నిరవధికంగా పెండింగ్‌లో పెట్టే విచక్షణాధికారం గవర్నర్లకు ఉండడాన్ని ఈ రాష్ట్రాలు తీవ్రంగా వ్యతిరేకించాయి. పశ్చిమ బెంగాల్ తరఫున సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ వాదనలు వినిపిస్తూ రాష్ట్ర అసెంబ్లీలు ఆమోదించిన బిల్లులపై గవర్నర్లు తప్పనిసరిగా సంతకం చేయాలని చెప్పారు. అసెంబ్లీ ఆమోదించిన చట్టం రాజ్యాంగానికి వ్యతిరేకంగా ఉంటే కేంద్రం ఆ చట్టాన్ని రద్దు చేయవచ్చని లేదా కోర్టులో సవాలు చేయవచ్చని ఆయన తెలిపారు. కాని ప్రజాభీష్టాన్ని గవర్నర్ అడ్డుకోలేరని ఆయన స్పష్టం చేశారు. తన వ్యక్తిగత సంతృప్తి ఆధారంగా గవర్నర్లు బిల్లులను పెండింగ్‌లో పెట్టడానికి అనుమతిస్తున్నట్లు ఆర్టికల్ 200లో ఏ నిబంధన చెప్పలేదని ఆయన వాదించారు.బిల్లులను గవర్నర్లు అడ్డుకోవడం వల్ల కేంద్రం-రాష్ట్ర మధ్య ఘర్షణలను పెంచుతుందని, ప్రజాస్వామ్యానికి ఇది ముప్పుగా పరిణమించగలదని హిమాచల్ ప్రదేశ్ తరఫున సీనియర్ న్యాయవాది ఆనంద్ శర్మ హెచ్చరించారు. కర్ణాటక తరఫున సీనియర్ న్యాయవాది గోపాల్ సుబ్రహ్మణ్యం కూడా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తూ రాష్ట్రాలలో రెండు ప్రభుత్వ వ్యవస్థలు ఉండరాదని వాదించారు. రెండు రాజ్యాంగపరమైన పరిస్థితులలో తప్పించి గవర్నర్లు రాష్ట్ర మంత్రిమండలి సూచన మేరకు పనిచేయాల్సి ఉంటుందని ఆయన తెలిపారు. కాగా, అసెంబ్లీలు ఆమోదించిన బిల్లులను గవర్నర్లు నిరవధికంగా పెండింగ్‌లో ఉంచలేరని ధర్మాసనం నిర్ద్వంద్వంగా తెలిపింది.

# ఆరోగ్య తెలంగాణ గా అభివృద్ధి చేస్తాం

**- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**




మహబూబ్నగర్ ,ప్రజాస్వేచ్ఛ

తెలంగాణ రాష్ట్రాన్ని ఆరోగ్య తెలంగాణ గా అభివృద్ధి చేస్తామని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. మహబూబ్ నగర్ అర్బన్ మండలానికి చెందిన 79 మంది లబ్ధిదారులకు 38 లక్షల రూపాయల విలువైన సిఎంఆర్ఎఫ్ చెక్కులను క్యాంపు కార్యాలయంలో ఆయన పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థ ను చిన్నాభిన్నం చేసినా గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క గత కొన్ని నెలలుగా ఎంతో క్రమశిక్షణ తోటి ఆర్థిక వ్యవస్థ ను గాడిలో పెట్టేందుకు కృషి చేసినందుకే పేద ప్రజలకు అందించాల్సిన సంక్షేమ పథకాలు ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరు తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోవాలి అని ఆయన సూచించారు. ఎన్ని ఇబ్బందులు ఉన్నప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వినోద్ కుమార్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, ఐఎన్టీయుసి రాములు యాదవ్, ఏర్పుల నాగరాజు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు ఖాజా పాషా, అంజద్, చిన్న, మోసిన్, నాయకులు డీలర్ రఘు, కిషన్ నాయక్, అక్బర్ , వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# బిజినెస్

## నిలిచిపోయిన జాగ్వార్, ల్యాండ్ రోవర్ ఉత్పత్తి, అమ్మకాలు!

కారణం ఏంటంటే..?




మంగళవారం జరిగిన ఒక సైబర్ సంఘటన కారణంగా ఉత్పత్తి, అమ్మకాల కార్యకలాపాలలో తీవ్ర అంతరాయం ఏర్పడిందని జాగ్వార్ యజమాని JLR నివేదించింది. వినియోగదారుల డేటాకు ఎటువంటి రాజీ పడకుండా నివేదించడం ద్వారా కంపెనీ తన అన్ని వ్యవస్థలను మూసివేయడం ద్వారా ప్రభావాన్ని తగ్గించడానికి తక్షణ చర్య తీసుకుంది. ఆటోమేకర్ తన గ్లోబల్ అప్లికేషన్లను నియంత్రిత పద్ధతిలో పునఃప్రారంభించడానికి కృషి చేస్తోంది. "మా వ్యవస్థలను ముందస్తుగా మూసివేయడం ద్వారా దాని ప్రభావాన్ని తగ్గించడానికి మేము తక్షణ చర్య తీసుకున్నాం. నియంత్రిత పద్ధతిలో మా గ్లోబల్ అప్లికేషన్లను పునఃప్రారంభించడానికి మేము ఇప్పుడు వేగంగా పని చేస్తున్నా?ం" అని కంపెనీ ఒక ప్రకటనలో తెలిపింది. "ఈ దశలో కస్టమర్ల డేటా చోరీ అయినట్లు ఎటువంటి ఆధారాలు లేవు, కానీ మా రిటైల్, ఉత్పత్తి కార్యకలాపాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి" అని ప్రకటన పేర్కొంది. బ్రిటిష్ కంపెనీ JLR రేంజ్ రోవర్, డిఫెండర్, డిస్కవరీ జాగ్వార్‌లతో కూడిన లగ్జరీ ఆటోమొబైల్ బ్రాండ్ పోర్ట్‌ఫోలియోను కలిగి ఉంది . డిఫెండర్ హోల్‌సేల్స్ FY 25లో 0.7 శాతం పెరిగి 115,404 యూనిట్లతో కొత్త రికార్డును తాకాయని ఆటో దిగ్గజం నివేదించింది. రేంజ్ రోవర్ స్పోర్ట్ హోల్‌సేల్స్ ఈ సంవత్సరం 19.7 శాతం పెరిగాయి.

## పసిడి పరుగో పరుగు.. తొలిసారిగా రికార్డుస్థాయిలో రూ.1.07లక్షలకు..!

పసిడి ధరలు పరుగులు తీస్తున్నాయి. ఇటీవల వరుసగా ధరలు పెరుగుతూ వస్తున్నాయి. రోజురోజుకు సరికొత్త రికార్డులను సృష్టిస్తున్నాయి. తాజాగా మరోసారి సరికొత్తగా రికార్డు స్థాయికి చేరుకుంది. ఫెడ్ రిజర్వ్ వడ్డీ రేట్ల సడలింపు, పెరుగుతున్న భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, అమెరికా ఆర్థిక వ్యవస్థ ఆందోళన మధ్య దేశ రాజధాని ఢిల్లీ నగరంలో బంగారం ధరలు మరోసారి పెరిగాయి. 24 క్యారెట్ల బంగారం రూ.1000 పెరిగి తులానికి రూ.1,07,070 చేరుకొని రికార్డు స్థాయికి చేరిందని ఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ పేర్కొంది.బంగారం ధరలు వరుసగా పెరుగడం ఇది ఎనిమిదో సారి. 22 క్యారెట్ల పసిడి ధర సైతం రూ.1000 పెరిగి తులానికి రూ.1,06,200 పెరిగింది. ఇక వెండి ధర కిలోకు రూ.1,26,100 వద్ద స్థిరంగా ఉన్నది. అంతర్జాతీయ మార్కెట్లలో స్పాట్ గోల్డ్ ఔన్సుకు ఆల్ టైమ్ హై 3,547.09 డాలర్లకు చేరింది. ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేటు సడలింపు




అంచనాలు, పెరుగుతున్న భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, యూఎస్ ఆర్థిక వ్యవస్థపై పెరుగుతున్న ఆందోళనల మధ్య గోల్డ్ డిమాండ్ బలంగా డిమాండ్ ఉందని అబాన్స్ ఫైనాన్షియల్ సర్వీసెస్ సీఈవో చింతన్ మెహతా తెలిపారు. ఒపెక్ ప్లస్ ఈ వారం చివరలో సమావేశం కానున్నందున చమురు ధరలు ఇటీవల కనిష్ఠ స్థాయి నుంచి పెరిగాయి. ఇటీవలి ఉక్రెయిన్ దాడి రష్యన్ చమురు ప్రాసెసింగ్ సామర్థ్యంలో 17 శాతాన్ని ప్రభావితం చేయడంతో రష్యన్ సరఫరాపై ఆందోళనలున్నాయని మెహతా పేర్కొన్నారు. ద్రవ్యోల్బణ డేటాను ప్రభావితం చేయవచ్చని.. డాలర్‌ను బలహీనపరిచే అవకాశం ఉందని.. బంగారానికి డిమాండ్ ఇవ్వొచ్చని పేర్కొన్నారు. వెంచురా కమోడిటీ అండ్ సీఆర్ఎం హెడ్ ఎన్ఎస్ రామస్వామి మాట్లాడుతూ.. యూఎస్ ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేటు కోతల అంచనాలు, అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాల విధానాలపై అనిశ్చితితో పసిడికి మద్దతు లభిస్తోందని తెలిపారు. ఇదిలా ఉండగా.. వెండి ధర 0.11 శాతం తగ్గి 40.84 డాలర్లకు చేరుకుంది. వడ్డీ రేటు కోతల అంచనాలతో బంగారం మద్దతు పొందే అవకాశం ఉందని.. బంగారం పెరుగుదలతో లాభాల బుకింగ్ ఉండబోదని రామస్వామి పేర్కొన్నారు. ఇదిలా ఉండగా.. హైదరాబాద్‌లో 24 క్యారెట్ల బంగారం రూ.1,06,970 ఉండగా.. 22 క్యారెట్ల పసిడి రూ.95,050 వద్ద ట్రేడవుతున్నది. ఇక కిలో వెండి రూ.1.37లక్షలు పలుకుతున్నది.

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు..

దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం లాభాల్లో ముగిశాయి. జీఎస్టీ కౌన్సిల్ సమావేశమైన విషయం తెలిసిందే. జీఎస్టీ స్లాబులను మార్చానున్నట్లు ఇప్పటికే ప్రధాని నరేంద్ర మోదీ ప్రకటించిన విషయం తెలిసిందే. కౌన్సిల్ నిర్ణయానికి ముందు మదుపరులు సెంటిమెంట్ బలపడింది. ఈ క్రమంలో మార్కెట్లు లాభాల్లో కొనసాగాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 80,295.99 పాయింట్ల వద్ద లాభాల్లో మొదలైంది. ఇంట్రాడేలో 80,004.60 పాయింట్ల కనిష్ఠానికి చేరిన సెన్సెక్స్.. గరిష్ఠంగా 80,671.28 పాయింట్ల వరకు పెరిగింది.చివరకు 409.83 పాయింట్ల లాభంతో 80,567.71 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 135.45 పాయింట్లు పెరిగి 24,715.05 వద్ద ముగిసింది. ట్రేడింగ్‌లో దాదాపు 2,415 షేర్లు లాభపడగా.. 1,333 షేర్లు పతనమయ్యాయి. నిఫ్టీలో టాటా స్టీల్, హిందాల్కో, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, కోల్ ఇండియా, ఇండస్‌ఇండ్ బ్యాంక్, టైటాన్ కంపెనీ, ఎంఅండ్ఎం, ట్రెంట్, ఐటీసీ, ఎటర్నల్, టాటా మోటార్స్ లాభాల్లో కొనసాగాయి. ఇన్ఫోసిస్, హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్, ఎన్‌టీపీసీ, విప్రో, హెచ్‌యూఎల్, టీసీఎస్, నెస్లే, టెక్ మహీంద్రా, పవర్ గ్రిడ్ కార్పొరేషన్, అదానీ పోర్ట్స్ నష్టాల్లో కొనసాగాయి.



# స్పోర్ట్స్

## ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్.. అగ్రస్థానానికి జింబాబ్వే ఆల్‌రౌండర్ సికిందర్ రజా..!


హరారే వేదికగా శ్రీలంకతో జరిగిన రెండు మ్యాచుల సిరీస్‌లో అద్భుత ప్రదర్శన చేసిన జింబాబ్వే ఆల్ రౌండర్ సికందర్ రజా ఐసీసీ వన్డే ఆల్‌రౌండర్ల ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానానికి చేరుకున్నాడు. రజా తొలి మ్యాచ్‌లో 87 బంతుల్లో 92 పరుగులు చేశాడు. ఆ తర్వాత జింబాబ్వే రెండు మ్యాచ్‌ల్లో ఓడిపోయినప్పటికీ అజేయంగా 59 పరుగులు చేశాడు. దాంతో వన్డే ర్యాంకింగ్స్‌లో ఆఫ్ఘనిస్తాన్‌కు చెందిన మహ్మద్ నబీ, అజ్మతుల్లా ఒమర్జాయ్‌లను అధిగమించాడు. 39 ఏళ్ల ఈ బ్యాట్స్‌మెన్ వన్డే బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో తొమ్మిది స్థానాలు ఎగబాకి 22వ స్థానానికి చేరుకున్నాడు.జింబాబ్వేతో జరిగిన సిరీస్‌లో 2-0 తేడాతో విజయం సాధించడంతో శ్రీలంక ఆటగాళ్లు తాజా ర్యాంకింగ్స్‌లో తమ ర్యాంకులను మెరుగుపరుచుకున్నారు. రెండు మ్యాచ్‌ల్లో 122, 76 పరుగులు సాధించిన పాతుమ్ నిస్సాంక 13వ




స్థానానికి చేరాడు. జనిత్ లియానేజ్ వన్డే బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో 29వ స్థానానికి ఎగబాకాడు. బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో పేసర్లు అసిత ఫెర్నాండో ఆరు స్థానాలు ఎగబాకి 31వ స్థానానికి, దిల్షాన్ మధుశంక ఎనిమిది స్థానాలు ఎగబాకి 52వ స్థానానికి చేరాడు. ఇదే సమయంలో మూడు మ్యాచుల సిరీస్‌లో ఇంగ్లండ్‌తో జరిగిన తొలి వన్డేలో దక్షిణాఫ్రికా బౌలర్ కేశవ్ మహరాజ్ నాలుగు వికెట్లు పడగొట్టి బౌలర్స్ ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానానికి చేరుకున్నాడు. 690 పాయింట్లు కేశవ్ మహరాజ్ ఖాతాలో ఉన్నాయి. రెండోస్థానంలో శ్రీలంక బౌలర్ మహీష్ తీక్షణ ఉన్నాడు. దక్షిణాఫ్రికా బౌలర్ లుంగి ఎన్గిడి ఐదు స్థానాలు ఎగబాకి 23వ స్థానానికి చేరుకోగా.. ఇంగ్లండ్ బౌలర్ జోఫ్రా ఆర్చర్ వన్డే బౌలర్ల ర్యాంకింగ్స్‌లో 19వ స్థానానికి చేరుకున్నాడు. ఆల్ రౌండర్ల వన్డే ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానం కోల్పోయిన నబీ.. టీ20ల్లో అగ్రస్థానంలో ఉన్న ఆల్‌రౌండర్ హార్దిక్ ప్యాండా తర్వాతి స్థానంలో ఉన్నాడు. ప్రస్తుతం జరుగుతున్న యూఏఈ ముక్కోణపు సిరీస్‌లో మూడు మ్యాచ్‌ల్లో నాలుగు వికెట్లు తీసిన తర్వాత రెండోస్థానానికి చేరుకున్నాడు. బ్యాట్స్‌మెన్ ర్యాంకింగ్స్‌లో ఆఫ్ఘన్ ఆటగాడు ఇబ్రహీం జద్రాన్ 20వ స్థానానికి, టీ20 ఫార్మాట్ బౌలర్ల ర్యాంకింగ్స్‌లో పాకిస్థాన్‌కు చెందిన సుఫియాన్ ముఖీమ్ 22వ స్థానానికి చేరాడు.

## టీ20లకు స్టార్క్ వీడ్కోలు.. టెస్టులకే ప్రాధాన్యం

**సిడ్నీ:** ఆస్ట్రేలియా దిగ్గజ పేసర్ మిచెల్ స్టార్క్ టీ20 కెరీర్‌కు వీడ్కోలు పలికాడు. 35 ఏండ్ల ఈ పేసర్.. టెస్టులు, వన్డేలలో కెరీర్‌ను కొనసాగించేందుకు గాను టీ20ల నుంచి తప్పుకుంటున్నట్టు తెలిపాడు. మరో ఆరు నెలల్లో భారత్, శ్రీలంక సంయుక్తంగా నిర్వహించాల్సి ఉన్న టీ20 ప్రపంచకప్‌నకు ముందు స్టార్క్ ఈ నిర్ణయం తీసుకోవడం గమనార్హం. పొట్టి ఫార్మాట్‌లో 2012లో అరంగేట్రం చేసి ఆసీస్ తరఫున 65 మ్యాచ్‌లు ఆడిన స్టార్క్.. 7.74 ఎకానమీతో 79 వికెట్లు పడగొట్టాడు. ఈ ఫార్మాట్‌లో అతడు ఆస్ట్రేలియా నుంచి అత్యధిక వికెట్లు తీసిన రెండో బౌలర్ (జంపా 103 మ్యాచ్‌లలో 130 వికెట్లతో మొదటి స్థానం) గా ఉన్నాడు.నవంబర్‌లో ఇంగ్లండ్‌తో మొదలుకాబోయే యాషెస్ సిరీస్, భారత్‌తో టెస్టు సిరీస్‌లకు తోడు 2027 వన్డే ప్రపంచకప్‌లో ఆడేందుకు సన్నద్ధమవుతున్న స్టార్క్.. టీ20ల నుంచి తప్పుకోవాలని నిర్ణయించుకున్నాడు. 'టెస్టులే నా




మొదటి ప్రాధాన్యత. టీ20లలో నేను ఆడిన ప్రతి క్షణాన్నీ ఆస్వాదించాను. ముఖ్యంగా 2021 టీ20 వరల్డ్ కప్. ఆ టోర్నీలో టైటిల్ గెలవడం కంటే గ్రూపుగా మేం చాలా ఎంజాయ్ చేశాం' అని స్టార్క్ చెప్పాడు. ఈ ఫార్మాట్‌లో స్టార్క్ చివరిసారిగా 2024 టీ20 వరల్డ్ కప్‌లో ఆడాడు. సుదీర్ఘ కెరీర్‌లో స్టార్క్ ఐదు టీ20 ప్రపంచకప్‌లు ఆడాడు.

**కమిన్స్ దూరం**

అక్టోబర్‌లో న్యూజిలాండ్‌తో జరుగబోయే వన్డే సిరీస్‌తో పాటు ఆ తర్వాత భారత్‌తో ఆడాల్సి ఉన్న సిరీస్‌కు ఆసీస్ వన్డే సారథి పాట్ కమిన్స్ దూరమయ్యాడు. ఈ మేరకు క్రికెట్ ఆస్ట్రేలియా (సీఏ) ఈ విషయాన్ని నిర్ధారించింది. వెన్నునొప్పి కారణంగా అతడు రెండు సిరీస్‌ల నుంచి తప్పుకున్నాడు. రాబోయే యాషెస్ సిరీస్‌కు పూర్తిస్థాయిలో సన్నద్ధమయ్యేందుకే కమిన్స్ ఈ నిర్ణయం తీసుకున్నట్టు సీఏ వర్గాలు తెలిపాయి.

## యూఎస్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ క్వార్టర్స్‌లోకి యుకి భాంబ్రి




**న్యూయార్క్**

భారత టెన్నిస్ ప్లేయర్ యుకి భాంబ్రి తొలిసారి గ్రాండ్ స్లామ్ టోర్నీల్లో క్వార్టర్స్ మ్యాచ్‌లోకి ప్రవేశించాడు. యూఎస్ ఓపెన్ డబుల్స్ మ్యాచ్‌లో యుకి భాంబ్రి, తన భాగస్వామి మైఖేల్ వీనస్‌తో కలిసి మూడవ రౌండ్ మ్యాచ్‌లో గెలుపొందారు. జర్మనీ జోడి, నాలుగవ సీడ్ జంట కెవిన్ క్రావిట్జ్, టిమ్ పుట్జ్‌పై 6-4, 6-4 స్కోరుతో యుకి భాంబ్రి జోడి విజయం సాధించింది. ఈ మ్యాచ్‌ను గంటా 23 నిమిషాల్లో ముగించారు. క్వార్టర్స్‌లో ఇండియన్ ప్లేయర్ జోడి .. క్రొయేషియాకు చెందిన నికోలా మెక్‌టిక్, అమెరికన్ ప్లేయర్ రాజీవ్ రామ్‌తో తలపడనున్నారు. 33 ఏళ్ల యుకీ భాంబ్రి గతంలో గ్రాండ్‌స్లాట్ టోర్నీల్లో ఎప్పుడూ ఫస్ట్ రౌండ్ దాటి వెళ్లలేదు. ఈ యేడాది ఫ్రెంచ్ ఓపెన్, వింబుల్డన్‌లో అతను మూడవ రౌండ్ వరకు వెళ్లాడు.



# పింక్ డ్రెస్‌లో బాలయ్య బ్యూటీ..

## అమ్మడు అందానికి ఫిదా అవ్వాల్సిందే!

బ్యూటీ ప్రగ్యాజైస్వాల్ గురించి ఎంత చెప్పినా తక్కువే. అందం, అభినయం ఈ ముద్దుగుమ్మ సొంతం. ఈ అమ్మడు అందానికి ఎవ్వరైనా ఫిదా అవ్వాల్సిందే, అంతలా తన అందచందాలతో అందరి మనసు దోచేసుకుంటుంది. సినిమాలపై ఉన్న ఇంట్రెస్ట్‌తో మోడిలింగ్ చేసి, సినిమాల్లోకి ఎంట్రీ ఇచ్చింది ఈ ముద్దుగుమ్మ.తర్వాత మిర్చిలాంటి కుర్రాడు సినిమాతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చింది ఈ అమ్మడు. ఈ మూవీ అంతగా హిట్ అందుకోకపోయినప్పటికీ, ఈ అమ్మడు మాత్రం మంచి ఫేమ్ సంపాదించుకుంది. మొదటి సినిమాతోనే తన నటనతో అందరినీ ఆకట్టుకుంది. యూత్ కలల రాణిగా మారిపోయింది.ఇక ఈ మూవీ తర్వాత ఈ అమ్మడు మెగా హీరో వరుణ్ తేజ సరసన కంచె మూవీతో తెలుగు అభిమానుల మనసు దోచుకుంది. తన అందం, నటనతో మంచి ఫేమ్ సంపాదించుకుంది. దీంతో వరసగా, ఓం నమో వెంకటేశాయ, గుంటూరోడు, నక్షత్రం, జయజానకీ నాయక, ఆచారి అమెరికా యాత్ర, సైరా వంటి చాలా సినిమాల్లో నటించింది. తర్వాత ఏకంగా నందమూరి నటసింహం బాలకృష్ణ సినిమాలో చోటు సంపాదించుకుంది.బాలయ్య బాబు సరసన అఖండ మూవీలో నటించి బ్లాక్ బస్టర్ హిట్ తన ఖాతాలో వేసుకుంది.ఈ మూవీతో అయినా ఈ అమ్మడు సుడి తిరుగుతుంది స్టార్ హీరోయిన్‌గా సత్తా చాటుతుందని అందరూ అనుకున్నారు కానీ అది జరగలేదు, ఇక ఈ మూవీ తర్వాత డాకు మహారాజ్ మూవీ చేసి మరోసారి బ్లాక్ బస్టర్ తన ఖాతాలో వేసుకుంది. కానీ ఈ మూవీ తర్వాత కూడా ఈ బ్యూటీకి ఆశించిన స్థాయిలో అవకాశాలు రావడం లేదని సమాచారం.ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండే ఈ ముద్దుగుమ్మ ఎప్పటికి అప్పుడు వరస ఫొటో షూట్స్‌తో కుర్రకారు మదిని దోచేస్తుంటుంది. తాజాగా ఈ చిన్నది పింక్ కలర్ డ్రెస్‌లో, క్యూట్ స్మైల్‌తో ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంది. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోస్ నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి.



# తెల్ల చీరలో చందమామలా.

## వెంకీ గర్ల్‌ఫ్రెండ్ ఎంత బాగుందో కదా!

అందాల ముద్దుగుమ్మ మీనాక్షి చౌదరి గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ఈ అమ్మడు ఇచ్చట వాహనాలు నిలపరాదు అనే మూవీతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చి మొదటి సినిమాతోనే కుర్రకారు మదిని దోచేసింది. తర్వాత మాస్ మహారాజా రవితేజ సరసన ఖిలాడీ సినిమాలో ఛాన్స్ కొట్టేసి ఈ మూవీలో తన నటనతో అందరినీ ఆకట్టుకుంది.అయితే ఈ బ్యూటీ రెండు సినిమాలు చేసినప్పటికీ ఆశించిన రేంజ్‌లో మాత్రం గుర్తింపు సంపాదించుకోలేకపోయింది. ఈ మూవీ తర్వాత మీనాక్షి చౌదరి, అడవి శేషు సరసన హిట్ 2, తర్వాత లక్కీ భాస్కర్, గుంటూరు కారం వంటి సినిమాల్ల నటించింది. ముఖ్యంగా విక్టరీ వెంకటేష్ సరసన సంక్రాంతికి వస్తున్నా మూవీలో మెరిసింది.ఈ మూవీతో ఓవర్ నైట్ స్టార్ స్టేటస్ అందుకొని, కుర్రకారు ఫేవరెట్ హీరోయిన్‌గా మంచి గుర్తింపు తెచ్చుకుంది. అంతే కాకుండా ఈ మూవీ కూడా బ్లాక్ బస్టర్ హిట్ అందుకోవడంతో ఈ ముద్దుగుమ్మకు కలిసి వచ్చిందనే చెప్పాలి. తర్వాత వరసగా హిట్స్ అందుకుంటూ దూసుకెళ్తుంది. ప్రస్తుతం ఈ చిన్నది పలు సినిమాలతో ఫుల్ బిజీగా ఉన్నట్లు తెలుస్తుంది.ఇక ఇప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండే ఈ చిన్నది, తాజాగా కొన్ని బ్యూటిఫుల్ ఫొటోస్ షేర్ చేసింది. అందులో ఈ అమ్మడు అందం చూస్తే ఎవ్వరైనా ఫిదా అయిపోవాల్సిందే. వైట్ చీరలో చాలా క్యూట్‌గా కనిపించింది.అయితే తాజాగా ఈ బ్యూటీ గామా అవార్డ్స్ ఈవెంట్‌లో మెరిసింది. వైట్ అండ్ గ్లోడ్ కలర్ చీరలో బ్యూటిఫుల్ లుక్‌లో దర్శనం ఇచ్చింది. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోస్ ఈ అమ్మడు తన ఇన్ స్టాలో షేర్ చేయడంతో ఇవి నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. మరి మీరు కూడా ఆఫొటోస్ పై ఓ లుక్ వేయండి.



# అఖండ2 ఈ ఏడాదికి రావడం కష్టమేనా..

## మేకర్స్ ఏం ప్లాన్ చేశారు?

టాలీవుడ్ మాస్ ఆడియన్స్ ఎంతగానో ఎదురుచూస్తున్న మోస్ట్ అవైటెడ్ సినిమా అఖండ 2: తాండవం పై భారీ అంచనాలు నెలకొన్నాయి. మాస్ దర్శకుడు బోయపాటి శ్రీను మరియు నందమూరి బాలకృష్ణ కాంబినేషన్‌లో వస్తున్న ఈ మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ ప్రతి అప్‌డేట్ కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. 2021లో విడుదలైన అఖండ చిత్రం అఖండ విజయం సాధించడంతో, సీక్వెల్‌పై అంచనాలు మరింతగా పెరిగాయి. బాలయ్య పౌరాణిక గెటప్, బోయపాటి మాస్ మేకింగ్, థమన్ మ్యూజిక్ ఇవన్నీ కలిసొచ్చి అఖండను బ్లాక్‌బస్టర్‌గా నిలిపాయి. ఇప్పుడు అదే కాంబోలో రాబోతున్న “అఖండ 2” పై ఆడియన్స్ క్రేజ్ తారాస్థాయిలో ఉంది.ఈ మూవీని సెప్టెంబర్‌లో రిలీజ్ చేయాలని భావించిన మేకర్స్, పోస్ట్ ప్రొడక్షన్ పనుల జాప్యం కారణంగా సినిమాను వాయిదా వేశారు. డిసెంబర్ 5న రిలీజ్ కావాల్సిన రాజా సాబ్ సినిమా జనవరి నెలకు వాయిదా పడింది. దీంతో ఆ డేట్ ఖాళీ కావడంతో, అదే సమయంలో “అఖండ 2” రిలీజ్ కావచ్చనే ఊహాగానాలు ఇండస్ట్రీలో గట్టిగా వినిపించాయి. కానీ తాజా సమాచారం ప్రకారం, “అఖండ 2” కూడా జనవరి సంక్రాంతి సీజన్‌కి షిఫ్ట్ అయ్యే ఛాన్స్ ఉందని తెలుస్తోంది. సంక్రాంతి అంటేనే పెద్ద సినిమా ఫెస్టివల్. అలాంటప్పుడు బాలయ్య లాంటి మాస్ హీరో సినిమా విడుదలైతే, అది ఫ్యాన్స్‌కు అసలైన పండుగే.ఈ సినిమాకు సంగీతం అందిస్తున్న ఎస్.ఎస్. థమన్ , ఈసారి మరింత మాస్ యాంగిల్‌తో సంగీతం అందించనున్నారని టాక్. అలాగే యాక్షన్ సీన్లను హాలీవుడ్ స్థాయిలో ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. స్టంట్స్, విజువల్స్, మేకింగ్ లో ఎక్కడా కాంప్రమైజ్ చేయకుండా భారీ బడ్జెట్‌తో ఈ సినిమాను 14 రీల్స్ ప్లస్ బ్యానర్‌పై రామ్ ఆచంట , గోపి ఆచంట నిర్మిస్తున్నారు. బోయపాటి– బాలయ్య కాంబినేషన్‌లో గతంలో వచ్చిన సింహా , లెజెండ్ , అఖండ అన్నీ ఘనవిజయాలు సాధించాయి. ఇప్పుడు అదే మ్యాజిక్‌ను “అఖండ 2” లో కూడా కొనసాగించనున్నారనే నమ్మకంతో అభిమానులు ఉత్సాహంగా ఉన్నారు.

# మళ్లీ సినిమాలు చేస్తానంటున్న ఇలియానా..

## రీ ఎంట్రీ ఎప్పుడంటే!

గోవా బ్యూటీ ఇలియానా గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. దేవదాసు సినిమాతో తెలుగు తెరకు పరిచయమైన ఈ నటి ఆ తర్వాత రాఖీ, పోకిరి, జల్సా వంటి సూపర్‌హిట్‌లను అందుకోవడమే కాకుండా స్టార్ నటిగా గుర్తింపు తెచ్చుకుంది. ఒకప్పుడు స్టార్ నటిగా రూల్ చేసిన ఈ భామ ప్రస్తుతం సినిమాలు మానేసి ఫ్యామిలీతో సమయం గడుపుతున్న విషయం తెలిసిందే. 2023లో మైఖేల్ డోలన్ అనే వ్యక్తిని వివాహం చేసుకున్న ఇలియానా ఇద్దరు బిడ్డలకు జన్మనిచ్చింది. అయితే గత కొన్ని రోజులుగా ఫ్యామిలీతోనే గడుపుతున్న ఈ భామ.. తాజాగా మళ్లీ సినిమాలు చేయబోతున్నట్లు ప్రకటించింది. ఈ ప్రస్తుతం తాను తన ఇద్దరు కొడుకుల సంరక్షణలో బిజీగా ఉన్నానని, అందుకే సినిమాలకు విరామం తీసుకున్నానని ఇలియానా చెప్పింది. అలాగే అభిమానులు నన్ను ఎంతగా మిస్ అవుతున్నారో నాకు తెలుసు. నటన అంటే నాకెంతో ఇష్టం. తెరపై కనిపించడం, విభిన్నమైన పాత్రలు పోషించడం, సెట్‌లో ఉండే సందడి ఇవన్నీ నాకు చాలా ఇష్టం. నా కెరీర్‌లో ఎంతోమంది గొప్ప వారితో కలిసి పనిచేసే అవకాశం రావడం నా అదృష్టం అని ఇలియానా అన్నారు. అయితే పిల్లల బాధ్యతకు తాను మొదటి ప్రాధాన్యం ఇస్తున్నానని, అందుకే కొద్ది రోజులు ఆగి మళ్లీ వస్తానని ఆమె తెలిపారు. తిరిగి వచ్చే ముందు మానసికంగా, శారీరకంగా సిద్ధం కావడానికి కొంత సమయం పడుతుంది. ఏ పని చేసినా దానికి పూర్తిగా న్యాయం చేయాలనుకుంటాను అని ఆమె ఇలియానా తెలిపారు.



Printed published and woned by Tarigolpula Lakshmi, mahender ,printers karshak Art Printers, Hyderabad and published by office 2-6-376, Jaipuri colony,Nogole village,Uppal mandal, district Ranga Reddy,Post GSI,500068-Telangana RNI NO.APTEL/2012/46853 . Email ID : Prajaswecha@gmail.com, website, www.Prajaswecha.com cell 9381910611, 79892 89492